

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 105 | ది.28-6-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సర్వీసు 6 నెలలు పొడిగింపు



**అమరావతి,జూన్ 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సర్వీసును కేంద్ర ప్రభుత్వం మరో ఆరు మాసాలు పొడిగించింది. వాస్తవానికి ఈనెల 30వ తేదీతో ఆయన పదవీ కాలం పూర్తి కావాల్సింది.రాష్ట్ర ప్రభుత్వం సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పదవీ కాలాన్ని పొడిగించాలని ఈనెల 16వ తేదీన కేంద్రానికి లేఖ వ్రాయడం జరిగింది. ఆమేరకు కేంద్ర ప్రభుత్వం సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సర్వీసును మరో ఆరు మాసాలకు అనగా జూలై 1వ తేదీ నుండి డిశంబరు 31 వరకూ పొడిగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించింది.

# రామోజీరావుకు 'భారతరత్న' సాధించడం మనందరి బాధ్యత: సీఎం చంద్రబాబు

## విజయవాడలో రామోజీరావు సంస్మరణ సభ



- ఈనాడు పత్రిక ద్వారా రామోజీరావు సమాజహితం కోసం పాటుపడ్డారన్న చంద్రబాబు
- జీవితాంతం విలువలకు కట్టుబడి బతికారని వెల్లడి
- ఎవరూ తన వద్దకు రావాలని ఆయన కోరుకోరని స్పష్టీకరణ
- ఎన్ని కష్టాలు వచ్చినా రాజీ పడే వ్యక్తి కాదని వ్యాఖ్యలు











**విజయవాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** విజయవాడలో ఏర్పాటు చేసిన రామోజీరావు సంస్మరణ సభలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా సమాజ హితం కోసం పాటుపడ్డారని తెలిపారు. జిల్లా ఎడిషన్లు తీసుకువచ్చి ఎక్కడికక్కడ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. నటులు, జర్నలిస్టులు, కళాకారులకు జీవితం ఇచ్చారని కొనియాడారు. ఒక రంగానికి పరిమితం కాకుండా... పాత్రికేయ, సినీ, ఆహార రంగాల్లో ప్రవేశించి, ప్రతి రంగంలోనూ తనదైన ముద్రను వేయగలిగారని చంద్రబాబు వివరించారు. ప్రియా పచ్చళ్లను 150 దేశాలకు ఎగుమతి చేశారని వెల్లడించారు. రామోజీ ఫిలిం సిటీని అందంగా తీర్చిదిద్దారని, దేశంలోనే గొప్ప పర్యాటక ప్రదేశంగా మలిచారని పేర్కొన్నారు. కరోనా సంక్షోభ సమయంలో ప్రజలకు అండగా నిలిచిన వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు.

**ప్రజాస్వామ్యానికి కష్టం వస్తే నేనున్నానంటూ ముందుకు వచ్చేవారు..** రామోజీరావు నీతి, నిజాయతీ అనే విలువలకు కట్టుబడి బతికారు. ప్రజాస్వామ్యం అపహాస్యం అయినప్పుడల్లా... నేనున్నానంటూ ముందుకొచ్చి పోరాడారు. పదవులు ఉంటేనే ప్రజా సేవ చేస్తారని అనుకుంటాం. కానీ రామోజీరావు పదవులు లేకపోయినా ప్రజలకు సేవలు అందించారు. నాడు 1982లో ఎన్టీఆర్ పార్టీ పెట్టారు. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయమే లేదు అని అందరూ అనుకుంటున్న సమయంలో పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారంటే అందులో ప్రముఖ పాత్ర రామోజీరావుది. ఆ తర్వాత, ఆగస్టు సంక్షోభం వస్తే అప్పుడు కూడా ప్రజల కోసం రాజీలేని పోరాటం చేశారు.

**దేనికి రాజీ పడరు... అప్పుడూ ఇప్పుడూ అంతే!..** ఆయనను ఇబ్బంది పెట్టాలని మార్గదర్శిపై ఎన్నో కేసులు పెట్టారు. ఎన్నో విధాలుగా హింసించారు. ఆ సమయంలో రామోజీరావు ఒకటే మాటన్నారు. ఇవి నేను సంపాదించిన ఆస్తులు... నేను ప్రజల కోసం పోరాడుతున్నాను... అవసరమైతే ఆస్తులు పోయినా ఫర్వాలేదు కానీ, పోరాటం మాత్రం ఆపను... రాజీపడను అని స్పష్టం చేశారు. ఇలాంటి కేసులు ఉంటే చాలామందిమి భయపడిపోతాం... కానీ భయమన్నది తెలియని వ్యక్తి రామోజీరావు. 86 ఏళ్ల వయసులోనూ బెడ్ పై ఉండి కూడా ప్రజలకు న్యాయం జరగాలని ముందుకొచ్చిన వ్యక్తి రామోజీరావు.

**అమరావతి పేరు సూచించింది రామోజీనే!..** నాడు నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో సైబరాబాద్ పేరిట అభివృద్ధి చేశాను. సైబరాబాద్ అభివృద్ధిలో రామోజీరావు పాత్ర కూడా ఉంది. ఆయన సూచనలు కూడా తీసుకుని సైబరాబాద్ కు రూపకల్పన చేశాను. ఇక, రాష్ట్ర విభజన జరిగాక ఏపీ రాజధానికి ఏ పేరు పెట్టాలని నేను అనుకున్నప్పుడు ఆయన ఒక రీసెర్చ్ చేసి... మీరు ఏ పేరంటే ఆ పేరు పెడితే కరెక్ట్ కాదు... రాజధానికి అమరావతి అనే పేరు పెట్టండి అని సూచించారు కదా, ఆ పేరు ఎందుకు పెట్టాలో నాకు సోదాహరణంగా వివరించి చెప్పారు. ఆ విధంగా ఏపీ రాజధానికి అమరావతి అని పేరు పెట్టాక, ఆ పేరు ప్రపంచమంతా మార్మోగిపోయింది. ఆ నగరాన్ని ప్రజలు నూటికి నూరు శాతం ఆమోదించారు. అమరావతి గత ఐదేళ్లలో ఇబ్బందులు పడింది... అయితే ఏ మాత్రం అనుమానం లేదు... రాబోయే రోజుల్లో అమరావతి దశ దిశ మారుతుంది... ఈ అమరావతి నగరం తెలుగుజాతి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతుందన్నారు. తన సొంత అభిప్రాయాలు ఏమైనా ఉంటే ఎడిటోరియల్ పేజీలో వెల్లడిస్తారే తప్ప, ఏదైనా తప్పు జరిగితే ఎండగడతారే తప్ప, అవతల వ్యక్తులు చెప్పిన విషయాలను కట్ చేసిన సందర్భాలు లేవు. నాతోనూ ఆయన నిబద్ధతతో వ్యవహరించారు. మీ వల్ల నా స్వేచ్ఛకు భంగం కలగకూడదు, నా వల్ల మీ స్వేచ్ఛకు భంగం కలిగించను... నేను మిమ్మల్ని ఏమీ అడగను, మీరు కూడా నా నుంచి ఏమీ కోరుకోవద్దు అని చెప్పి... 40 ఏళ్ల పాటు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి రామోజీరావు. పనిచేస్తూనే చనిపోవాలన్నది ఆయన కోరిక. చివరి వరకు ఆయన పనిచేస్తూనే ఉన్నారు. చనిపోవడం తథ్యం అని తెలిశాక, తన అంత్యక్రియలు ఎక్కడ చేయాలో కూడా చెప్పారు. ప్రజలకు స్ఫూర్తిగా నిలవాలన్న రామోజీరావు ఆకాంక్ష నెరవేరిందని భావిస్తున్నా. ఆయనకు తెలుగుభాష అంటే ఎనలేని అభిమానం, తెలుగుజాతి అంటే ఎనలేని ఆప్యాయత. తెలుగుజాతి బాగుండాలని, భారతదేశం బాగుండాలని, విలువలతో కూడిన సమాజం ఉండాలని నిరంతరం పరితపించిన వ్యక్తి రామోజీరావు.

**అమరావతిలో రామోజీరావు విజ్ఞాన కేంద్రం..** అమరావతిలో రామోజీరావు పేరిట విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తాం. ఢిల్లీలో ఉన్న విజ్ఞాన్ భవన్ తరహాలో... సమావేశాలు, పరిశోధనలు, అధ్యయనాలు, ప్రభుత్వ కార్యక్రమాలకు వేదికగా నిలిచే విధంగా రామోజీ విజ్ఞాన కేంద్రం తీర్చిదిద్దుతాం. ఒక రోడ్డుకు కూడా రామోజీరావు మార్గ్ అని నామకరణం చేస్తాం. రామోజీరావు మొదటిగా పేపరు పెట్టి ప్రస్థానం ప్రారంభించింది విశాఖలో. అందుకే విశాఖలో చిత్రనగరి అనే పేరు పెట్టి సినిమా షూటింగ్ ల కోసం అందుబాటులోకి తీసుకువస్తాం. దీనికి కూడా రామోజీరావు పేరు మీదే రామోజీరావు చిత్రనగరి అని పేరుపెడతామన్నారు.

**ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...** 2008లో రామోజీరావుని తొలిసారిగా కలిశాను. ఆయన మాట్లాడే విధానం నన్నెంతో ఆకర్షించింది. జర్నలిస్టిక్ విలువలను కాపాడేందుకు ఆయన పరితపించేవారు. ఆయన ప్రజల పక్షపాతి. ప్రజా సంక్షేమం కోణంలోనే మా మధ్య చర్చ జరిగింది. 2019లో నన్ను లంచ్‌కు ఆహ్వానించారు. ఆయన ఆ రోజు పత్రికా రంగం ఎంత కీలకమైందో చెప్పారు. జనం కోణంలో చూస్తే ఆయన ఆలోచన వైఖరి, నిష్పక్షపాత వైఖరి, నిజాయితీ ఆయన పత్రికలో ప్రతిబింబిస్తుంది. ఎన్నో దాడులను తట్టుకొని జర్నలిస్టిక్ విలువలను కాపాడేందుకు ఎంతో కృషిచేశారు. దేన్నయితే నమ్ముతావో దాన్ని త్రికరణ శుద్ధిగా ఆచరించు అంటూ ఆయన చెప్పిన మాటలు ఇప్పటికీ నాకు గుర్తే. రామోజీరావు వంటి మహనీయుని సంస్మరణ సభకు రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. సమాచార హక్కు చట్టం విషయంలో ఉద్యమకర్తగా వ్యవహరించారు. ప్రజా సమస్యల విషయంలో రాజీపడే వారు కాదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్ర హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కృష్ణా జిల్లా పెదపారుపూడిలో ఓ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రామోజీరావు అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. విశ్వసనీయతకు మారుపేరు రామోజీరావు అని క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎంచుకున్న ఏ రంగంలోనైనా ఉన్నత స్థితికి చేరుకోవచ్చని ఆయన నిరూపించారన్నారు. ప్రజాస్వామ్యానికి ముప్పు వచ్చినప్పుడల్లా కలాన్ని ఆయుధంగా చేసుకొని పరిరక్షించారన్నారు. ఆయన అడుగుపెట్టిన ప్రతి రంగంలోనూ ఎవరెస్ట్ శిఖరంలా ఎదిగారన్నారు. ఆయన క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే తత్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని.. రామోజీరావు సంస్మరణ సభను ప్రభుత్వం ఘనంగా నిర్వహించడం.. అందులో గౌరవ ముఖ్యమంత్రి తనను భాగస్వామ్యం చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

**స్వర్గీయ రామోజీరావు ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించిన ముఖ్యమంత్రి..** పద్మ విభూషణ్ గ్రహీత, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు సంస్మరణ సభ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిలకించారు. గురువారం సాయంత్రం పెనమలూరు మండలం, కానూరు గ్రామం వందడుగుల రోడ్డు, అనుమోలు గార్డెన్స్ నందు స్వర్గీయ రామోజీరావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, సినీ ప్రముఖులు, రామోజీరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామోజీరావు జీవిత విశేషాలను తెలియజేస్తూ ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. ఆయన పుట్టిన నివాసం, విశాఖపట్నంలో ఈనాడు ఆవిర్భావం, సినిమా నిర్మాణం, ఈటీవీ మీటీవీ ఆవిష్కరణ, సమాచార హక్కు చట్టం పరిరక్షణపై ఉద్యమ సమావేశాలు, సారా పై సమరం, తుఫాను బాధితులకు సేవా కార్యక్రమాలు, సినీ రాజకీయ ప్రముఖులతో కలిసి ఉన్న అరుదైన చిత్రాలను ఫోటో ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారు. ముఖ్యమంత్రి పలువురు రాష్ట్ర మంత్రులతో కలిసి ప్రదర్శనను తిలకించి, అక్కడ ఏర్పాటు చేసిన రామోజీరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.తొలుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించి రామోజీరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. మంత్రులు నారా లోకేష్, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్య కుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, పలువురు శాసనసభ్యులు ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## గత ప్రభుత్వం వాళ్ళు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా వేదనకు గురి చేశారు

- పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏడాదిన్నరగా జీతాలు కూడా చెల్లించలేదా?
- పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ విభాగాల సమీక్షలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్



**విజయవాడ, జూన్ 27 (వార్తాప్రభ) :** డేటా ఎంట్రీ ఆపరేటర్లు లాంటి చిరుద్యోగులకు ఏడాదిన్నరగా జీతాలు చెల్లించకుండా గత ప్రభుత్వం చేసిన నిర్వాకం మూలంగా ఆ చిన్నపాటి ఉద్యోగుల కుటుంబాలు వేదనతో ఉన్నాయి... ఒక్కో విభాగం లెక్కలు చూస్తుంటే వైసీపీ పాలకుల ఆర్థిక అరాచకం ఏ స్థాయిలో ఉందో తెలుస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కచ్చితంగా ప్రతి శాఖలో గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలు, నిధుల మళ్లింపుపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. గురువారం ఉదయం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ విభాగాల సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి బయలుదేరగా క్యాంపు కార్యాలయం వెలుపల వేచి ఉన్నవారిని చూసి వాహనం నిలిపారు. పి.ఆర్. ఇంజినీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పని చేస్తున్న మహిళలు తమకు ఏడాదిన్నరగా జీతాలు చెల్లించడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. తమకు రావలసిన జీతాలు చెల్లించే ఏర్పాటు చేయాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని కోరారు. ఈ విధంగా బాధపడుతున్నవారు 129మంది ఉన్నామని, పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల ఆరోగ్య ఖర్చులకు కూడా ఇబ్బందులుపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 'శాఖాపరమైన సమీక్షలు మొదలుపెట్టి, వివిధ పథకాల అమలు, నిధుల వినియోగంపై నివేదికలు పరిశీలిస్తున్నాము. కచ్చితంగా ఈ అంశాన్ని చర్చిస్తాము' అన్నారు.

**రోడ్లు ధ్వంసమైపోయాయి ..** సమీక్ష సమావేశంలో ప్రధానంగా ఇంజినీరింగ్ విభాగం మొదలుపెట్టిన రోడ్లు, వంతెనల పనులు, వాటికి కేంద్రం నుంచి వచ్చిన నిధులు, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బంక్ (ఏఐఐబీ) నుంచి సమీకరించిన రుణం.. వాటి వినియోగంపై కూలంకషంగా చర్చించారు. ప్రధానంగా కేంద్రం అమలు చేసే పి.ఎం.జి.ఎస్.వై., ఆర్.సి.పి.డబ్ల్యూ.ఈ., ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకాల ద్వారా వచ్చిన నిధులు ఏ మేరకు వినియోగించారో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు, అందుకు కారణాలను తెలిపే నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రహదారులు పాడైపోయిన తీరుపై చర్చించారు.

## తిరుమల నుంచే ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం

- గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, జూన్ 27 (వార్తాప్రభ) :**రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రజాప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కార్యాచరణ మొదలుపెట్టిందని, ఇందులో భాగంగా జూల్కె నెల 1వ తేదీ నుంచి రూ.వెయ్యి పెంచి రూ.4వేలు ఎన్టీఆర్ భరోసా పింఛను మొత్తం అందించేందుకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో గతంలో ఇస్తున్న 3వేల ఫించన్‌కు రూ.వెయ్యి పెంచి జుల్కె ఒకటో తేదీ నుంచి రూ. 4 వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీకి అధికారులు సమాయత్తమవుతున్నారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్ మొత్తం ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిలతో కలిపి జూల్కె 1న రూ.7వేలు పింఛన్ అందించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు గత ప్రభుత్వం రూ. 2700 కోట్లు ఖర్చు చేయగా, తమ ప్రభుత్వం ఈ నెలలో రూ. 4400 కోట్లు రెట్టింపు మొత్తాన్ని పింఛన్లకు మంజూరు చేసిందన్నారు. పింఛన్ల పంపిణీకి వాలంటీర్లను వినియోగించడం లేదని, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీ పింఛన్ల పెంపు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదే నన్నారు. జిల్లాలో 319961 మంది లబ్ధిదారులకు రూ. 218.87 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు తదితర పింఛన్ల మొత్తాన్ని రూ.3 వేల నుంచి రూ.4 వేల రూపాయలకు పెంచుతున్నట్లు చెప్పారు. దివ్యాంగులు, క్షయ వ్యాధిగ్రస్తులకు ఇస్తున్న పింఛన్ ను రూ. 3 వేల నుంచి రూ.6 వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు ఇస్తున్న రూ.5 వేల పింఛన్ ను రూ.15 వేల రూపాయలకు పెంచినట్లు చెప్పారు. కిడ్నీ, లివర్, బ్కెలేట్రల్ ఎలిఫెంటాసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇస్తున్న ఫించన్ ను రూ.5 వేల నుంచి రూ.10 వేల రూపాయలకు పెంచినట్లు చెప్పారు. ప్రజలకిచ్చిన హామీల అమలుకు కార్యాచరణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీల్కెన మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ, తొలి విడతలో 183 అన్నా క్యాంటీన్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యాచరణ ప్రారంభించినట్లు మంత్రి చెప్పారు. మెగా డీఎస్సీ 2024 ద్వారా భర్తీ చేయనున్న 16 వేల 347 ఉపాధ్యాయ పోస్టుల నియామకానికి మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.






## నెల్లూరు సెంట్రల్ జైలుకు పిన్నెల్లి

**నెల్లూరు,జూన్ 27 (వార్తాప్రభ) :** వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఆయన్ను తీసుకెళ్లారు. జైలు బయట, ఆ మార్గంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ జైలు అధికారులు పిన్నెల్లిని లోపలికి తీసుకెళ్లారు. ఈవీఎం విధ్వంసం, పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు, కారంపూడి సీఐ నారాయణ స్వామిపై దాడి కేసుల్లో పిన్నెల్లికి మాచర్ల కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే.


### దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, మంగళగిరి, అంబటి నగర్, ఎర్రబాలెం, డోరు నెం.11-348 కాపురస్తులు మాదిరెడ్డి విజయ రాఘవులు గారి కుమారుడు మాదిరెడ్డి వెంకటేశ్వరరావు అను నేను ది.25-06-2024వ తేదీన కొల్లూరు విలేజ్, సంగారెడ్డి తాలూకా, మెదక్ జిల్లా, సర్వే నెం.193, ప్లాట్ నెం. 732-బి, స్థిరాస్తికి సంబంధించి రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం.13386/1985రు తీసుకొని మంగళగిరి నుండి విజయవాడ, ముత్యాలంపాడులోని అమిలీ స్కూల్ వద్దకు వస్తుండగా ఒరిజినల్ దస్తావేజు జారీవడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ యిప్పటివరకు దొరకలేదు. కావున సదరు దస్తావేజును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు, లావాదేవీలు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ దస్తావేజు దొరికిన యెడల నాకు తెలియవరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని తెలియజేయడమైనది. సదరు దస్తావేజును ఎవరికి తాకట్టు పెట్టుటగానీ, విక్రయం గానీ ఎటువంటి అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9848504845

## వార్తాప్రభ - పంచాంగం

**శుక్రవారము 28-6-2024**

1946 క్రోధి
శ్రీ క్రోధి నామ సంవత్సరం
ఉత్తరాయణం
జ్యేష్ఠ మాసం
కృష్ణ పక్షము, గ్రీష్మ ఋతువు

**శుక్రవారము, జూన్ 28, 2024**

రాహుకాలం - 10:41 నుండి 12:20 వరకు
యమగండం - 15:37 నుండి 17:16 వరకు
అమృత ఘడియలు - 04:17, జూన్ 29 నుండి 05:48, జూన్ 29 వరకు
దుర్ముహూర్తం - 08:12 నుండి 09:04 వరకు
తిథి - సప్తమి 16:28 వరకు
నక్షత్రం - పూర్వాభాద్ర 10:10 వరకు




వార్తాప్రభ తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
మరిన్ని వివరాలకు :
9347993188
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో గౌరవం పెరుగుతుంది. మీ ఇంటి చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. మీకు ఎక్కడి నుండైనా ఆకస్మికంగా డబ్బు అందే సూచనలు కూడా ఉన్నాయి. ఈ కారణంగా మీ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తారు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొన్ని సామాజిక కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం లభిస్తుంది. సమాజంలో మీ గౌరవం పెరుగుతుంది. మీరు చేసిన పనులకు ప్రజల నుంచి ప్రశంసలు లభిస్తాయి. దీంతో మీరు సంతోషంగా ఉంటారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు వివాదాల జోలికి వెళ్లకూడదు. సోహెూగ యోగం ప్రభావంతో మీకు శుభ ఫలితాలొస్తాయి. మీ కుటుంబ బాధ్యతలన్నింటినీ పూర్తి చేస్తారు. మీ మాటలను నియంత్రించాల్సి ఉంటుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు జీవితంలో గొప్ప విజయాలను సాధిస్తారు. మీకు చాలా రంగాల్లో అదృష్టం కలిసొస్తుంది. ఈరోజు, ఒక పెద్ద వ్యక్తి సహాయంతో, మీరు పొందాలనే బలమైన కోరిక ఉన్న విలువైన వస్తువును పొందొచ్చు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తాము చేసే పనుల్లో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ రహస్యాలను ఎవరికీ చెప్పకండి. లేకుంటే మీరు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వ్యాపారులు ఈరోజు మంచి లాభాలను పొందే అవకాశం ఉంది.

**కన్య రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో విద్యార్థులు పోటీ పరీక్షల్లో మంచి విజయం సాధిస్తారు. దీంతో మీరు సంతోషంగా ఉంటారు. ఇది వారిలో ఉల్లాసాన్ని కలిగిస్తుంది.

**తులా రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. మీరు చేసే పనుల్లో కచ్చితంగా విజయం సాధిస్తారు. మీ కష్టానికి తగిన ఫలితాలొస్తాయి. మీ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసుకుంటారు. భవిష్యత్తు గురించి ఆందోళనలు తీరుతాయి.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల గురించి ఆందోళన చెందుతారు. దీంతో మీరు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు. అనేక రకాల వివాదాలు, సమస్యలు మిమ్మల్ని చుట్టుముట్టే అవకాశం ఉంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తల్లిదండ్రుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎందుకంటే వారికి ఈరోజు ఏదైనా సమస్య వచ్చే అవకాశం ఉంది. వారి ఆరోగ్యం కూడా క్షీణించొచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండలి. మరోవైపు స్నేహితులతో ఎక్కువ సమయం ఆనందంగా గడుపుతారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మనసులో సంతోషంగా ఉంటుంది. వ్యాపారులు ఈరోజు భారీ లాభాలను పొందుతారు. మీరు చేసే ప్రతి ప్రయత్నంలో మంచి విజయం సాధిస్తారు. మీ పనులన్నీ సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో సీనియర్ల నుండి పూర్తి మద్దతు పొందుతారు. ఈరోజు మీరు చాలా బిజీగా గడుపుతారు. అన్ని పనులు ఒకదాని తర్వాత ఒకటి పూర్తి చేస్తారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో అవివాహితుల పెళ్లికి సంబంధించి కొన్ని ప్రతిపాదనలు రావొచ్చు. ఈ సమయంలో మీరు పండితులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి. ఈరోజు మీ పెండింగ్ పనులన్నీ పూర్తయ్యే అవకాశం ఉంది.

# పాత్రికేయులకు స్థలాలు మంజూరుకు అనేక ఆంక్షలా

**● వైసీపీ కార్యకర్తలు చిందులేయడానికి ఎకరాలలో స్థలలా ● ప్రాంతంలో ఉన్న భాజపా సీనియర్ నాయకులు ఎందుకు స్పందించటలేదు**





**కాకినాడ రూరల్,జూన్ 27 (వార్తాప్రభ) :** వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షలాది మందికి పట్టాలు ఇచ్చానని చెప్పుకొన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిత్యం ఎండనక వాననక అధికారులకు,రాజకీయ నాయకులకు వారధిగా నిలిచి ప్రతిక్షణం వార్తలను సేకరించి ప్రజలకు చేరవేస్తున్న విలేకరులకు సెంటి భూమి కూడా ఇవ్వకుండా వైసీపీ నాయకులు చిందులు వేయడానికి కాకినాడ రూరల్ రమణయ్యపేట ( రెవిన్యూ రికార్డ్స్ ప్రకారం) 49 వార్డు రాజేశ్వరి నగర్ పైడా వారి స్ట్రీట్ నందు 2 ఎకరాల భూమిని కాకినాడ జిల్లా వైఎస్సార్ పార్టీ కార్యాలయానికి జీవో.ఎంస్..నెం.355 రెవెన్యూ( ల్యాండ్స్-1) 18-5-2022 న ప్రభుత్వం ఇచ్చిన వెంటనే కాకినాడ జిల్లా కలెక్టర్ 21-5-2022 న ఆర్డర్ ప్రొసీడింగ్ తో టిఎస్.నెం.155/2-7బి 2 ఎకరాలకు ఒక ఎకరాకు సంవత్సరానికి రూ.1000లు చొప్పున ( రెండు ఎకరాలకి సంవత్సరానికి రూ.2000లుగా) ఆ ప్రాంతంలో గజము సుమారు రూ.70 వేలు ఉన్న భూమిని (60 కోట్ల పైచిలుకు విలువ ) ఆగమేఘాల మీద పార్టీ కార్యాలయ నిర్మాణానికి ఆదేశాలు ఇవ్వటం జరిగింది.ఈ ఉత్తర్వుల్లో చెప్పినట్లు మూడు సంవత్సరాలలోపు పూర్తిచేయాలని చెప్పడం జరిగింది. పేదవాడి సెంటు భూమి కోసం ఎన్నో ఆంక్షలు పెట్టిన గత ప్రభుత్వం ఈ విలాసవంతమైన భవన నిర్మాణాలకు తీసుకున్న భూమిలో బిల్డింగు నిర్మించగా, నిర్మాణం చేయకుండా ఇంకా సుమారు ఎకరం పైబడి ఖాళీగా ఉన్న భూమిని కాకినాడ జిల్లా కలెక్టర్ రెవెన్యూ వారు ఆధీనంలోకి తీసుకోవాల్సిందిగా, తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాకినాడ నగర పాలక సంస్థ అధికారులు ఇది అక్రమ కట్టడం అంటూ నోటీసులు జారీ చేసిన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గతంలో కూడా కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలో రెండు ఎకరాలను తీసుకోవడానికి ప్రయత్నించగా దానిని కూడా ఆనాడే పితాని రాము వెలుగులోకి తెచ్చారు.అప్పుడు రాజకీయ పార్టీలు,విద్యార్థి సంఘాలు ధర్నాలు చేసిన పిదప అక్కడ రద్దుచేసి ఇక్కడ తీసుకోవడం జరిగిందని,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రచార సభలో నిన్ను భూస్థాపితం చేస్తాను అని అన్న ఆనాడే మీరు కట్టే బిల్డింగుల పునాదులకి పార్టీ రంగు వేసిన నాడే కట్టిన మేడల కూలిపోతాయని ఊహించి ఉండలేదని తూరంగి మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము అన్నారు. కేవలం ఎన్నికలకు ముందు విలేకరులకు పట్టాలు ఇస్తానన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి మాటలు నీటి మూటలే అని, కేవలం విలేకరులను మభ్యపెట్టేందుకు చెప్పి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మేము ఇవ్వలేకపోతున్నామని మాట మార్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం జరిగిందన్నారు.సెంటు భూమి ఇవ్వడానికి స్థలం లేదు కానీ విలాసవంతమైన పార్టీ కార్యాలయాలు నిర్మించడానికి ప్రకాశం జిల్లా మినహా మిగిలిన 25 జిల్లాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా వైసీపీ కార్యాలయ నిర్మాణాలు చేపట్టడం జగన్మోహన్ రెడ్డి నైజాన్ని తెలియజేస్తుందన్నారు.ఇన్ని జిల్లాలలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇంత పెద్ద పార్టీ నిర్మాణాలు చేపట్టడం వెనుక అధికారుల హస్తం ఉందని ఎంతో విలువ చేసే భూమిని కేవలం రూ.1000లు లీజు రూపంలో తీసుకోవడం వెనుక ఉన్న ప్రతి అధికారిపై చర్యలు తీసుకోవాలని పితాని కోరారు. కాకినాడ జిల్లాలో వైసీపీ పార్టీ కార్యాలయం నిర్మిస్తున్న ఎదుటనే బిజెపి సీనియర్ నాయకులు నివాసం ఉండటం కోసమెరుపు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణాలు చేపడుతున్న బిజెపిలో అంత పెద్ద పట్టు ఉన్న నాయకులు ప్రశ్నించ పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కాకినాడ జిల్లాలో జరిగిన వైసీపీ అక్రమ పార్టీ నిర్మాణ పనులలో అన్ని కోణాలలో దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పితాని కోరారు.

## పట్టణంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాను..

**● శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్**



**పెడన,జూన్ 27 (వార్తాప్రభ) :** ప్రసిద్ధిగాంచిన గంగా పార్వతి సమేత అగస్తేశ్వర స్వామి ఆలయాన్ని శ్యామలాంబ తల్లి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు గురువారం శివాలయంలో ఏర్పాటు చేసిన అభివృద్ధిపై సమీక్ష సమావేశంలో కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు దాతల ఔదార్యంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు ఈ సందర్భంగా శ్రీ గంగా పార్వతీ సమేత ఆగస్తేశ్వర స్వామి మరియు శ్రీ శ్యామలంబ సమేత రామలింగేశ్వర స్వామి వార్ల ఆలయాలకు అభివృద్ధి కమిటీ లను ప్రకటించారు అంతకుముందు శాసనసభ్యునికి ఎన్నికై ప్రప్రదంగా ఆలయానికి విచ్చేస్తున్న కాగిత కృష్ణ ప్రసాద్ కి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీ అగస్తేశ్వర స్వామి ఆలయంలో గర్భగుడి ద్వారానికి వెండి తాపడం స్వామివారికి బంగారు నామాలు తో పాటు పలు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య బళ్ల ప్రసాద్ చందన నారాయణరావు ఆలయ కార్య నిర్వహణ అధికారి తిక్కిశెట్టి రామ్మోహన్ రావు పలువురు పాల్గొన్నారు

## అబ్బుర పరిచిన బాల మేధావి ఉలాల నందు మేధా సంపత్తి..



**పలాస,జూన్ 27 (వార్తాప్రభ) :** పలాస వారి జన జాగృతి సాహితీ సాంస్కృతిక సమాఖ్య అష్టమ వార్షికోత్సవం సందర్భంగా మందస మండలం, మకరజోల గ్రామంలో డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన "గణిత తావదధానం మరియు మేధా సంపత్తి ప్రదర్శన కార్యక్రమం ఆద్యంతం సభికులను ఆకట్టుకుంది.సమన్వయకర్తగా వ్యవహ రించిన గణిత అవధాని మద్దు తిరుపతి రావు మాస్టర్ వారి శిష్యురాలు కంచిలి మండలం, చోట్రాయి పురం ఎంపీపీ స్కూల్ కి చెందిన విద్యార్థిని ఉలాల నందు (3వ తరగతి) నిర్వహి చిన గణిత అవధానంలో అంశాలు ఘన మూలం, వారగణన 2024, మనోసంకలనం,3ఐ3 గణిత చదరం,వరుస 100 సంఖ్యల మొత్తం,మనోగుణకారం,అంకెలుతో ఆటలు,మరియు సరస ప్రసంగం మొదలగు అంశాలు పైన సమాధానులు చెబుతూ మరియు మేధా సంపత్తి ప్రదర్శన లో భారతదేశంలో ఉన్న రాష్ట్రాలు వాటి రాజధానులు, ఆంధ్రప్రదేశ్ లోని జిల్లాల పేర్లు,రాష్ట్ర మంత్రివర్గం,రాష్ట్ర చిహ్నాలు, జాతీయ చిహ్నాలు, జాతీయ జెండాలో ఉన్న అశోకచక్రం లోని పూసలు ప్రత్యేకత గురించి ధారళంగా చెప్పి అందరినీ అబ్బురపర్చింది. ఈ సందర్భంగా అవధాని మద్దు తిరుపతి రావు మాస్టర్ ను, బాల మేధావి ఉలాల నందు ను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భవానీ త్రిశతి గ్రంథ రచయిత పైలా మల్లేశం ,అవధాని శిరోమణి పైడి హరనాద్ రావు, ద్విభాషా పండితులు ఏం సత్యనారాయణ మూర్తి ,ప్రముఖ కవి శ్రీ బమ్మిడి సుబ్బారావు,డాక్టర్ వై రామినాయుడు ,విశ్రాంత ఎం.ఈ.ఓ.శ్రీ గుంట చక్రపాణి,సంస్థ సభ్యులు బందారి కాళిదాసు,టి.బాబురావు, బత్తిని బాలకృష్ణవర్మ,శ్రీమతి గజలక్ష్మి ,మేధావులు, విశ్రాంత ఉద్యోగస్తులు, ఉపాద్యాయులు రచయతలు, కవులు, గ్రామ పెద్దలు,మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## 1010రోజులుగా ఆప్కాస్ ఉద్యోగుల నిరసన..



**కాకినాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** తొలగింపునకు గురైన జిజిహెచ్ ఆప్కాస్ ఉద్యోగుల నిరసన మూడు సంవత్సరాలు కావస్తున్న స్పందించని ప్రభుత్వ తీరుపై సదా విమ-ర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం తీరుపై కోర్టుకెళ్లి స్టే తెచ్చుకుని ఉద్యోగాలు చేసుకోవాలనుకున్నా ప్రభుత్వ మాత్రం పట్టించు కోవటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎటువంటి ముందస్తు కారణాలు చూపకుండా పనిచేస్తున్న 65 మంది ఆప్కాస్ ఉద్యోగులను తొలగించిన తీరు చూస్తే ఎవరికైనా బాధ కలుగుతుందని ఉద్యోగ నాయకులు రమణ , సత్యాన్నారాయణ లు ఆందోళన వ్యక్తం చేశారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన చేపట్టి 1010 రోజుకి చేరుకుంది.నిరసన తెలిపేందుకు వేసిన టెంట్ కూడా శిధిలావస్థకు చేరిన ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదని వాపోయారు.ప్రాణాలు తెగించి కోవిడ్ మొదటి రెండవ దశలో పనిచేశామన్నారు.నిరసన శిబిరం ముందు నుంచే మంత్రులు రాజకీయ నాయకులు కలెక్టర్,సూపర్డెంట్ వెళుతున్న మమ్ములను అనాధలుగానే చూస్తున్నారని ఆవేదం చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాపై కరుణించి మా ఆకలి కేకలు విని మాకు ఉద్యోగాలు ఇప్పించి కుటుంబాలు నిలబెట్టాలని వేడుకున్నామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్యదర్శి సిహెచ్ ఏడుకొండలు, రమణ, శివ,రాంబాబు సభ్యులు పాల్గొన్నారు.

## కాలవలో పడిన ఆవు రైతన్నకు 30 వేలు నష్టం



**విస్సన్నపేట,జూన్ 27 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కలగర గ్రామపంచాయతీ పరిధిలో రామచంద్రపురం వంతెన నిర్మాణంలో రైజింగ్ గోడ ఎత్తు లేకపోవదంతో కాలవలో ఆవు పడినట్లు బిజెపి జిల్లా నాయకులు ఎన్ సూరిబాబు మీడియాకు తెలిపారు. పగుట్ల సుందరరావు 30 వేల రూపాయలతో తెల్లదేవరపల్లి గ్రామంలో కొనుగోలు చేసి తమ వ్యవసాయ క్షేత్రానికి తీసుకు వస్తున్న సమయంలో కాలువ రైజింగ్ గోడ ఎత్తు లేకపోవడంతో ఆవు కాలవలో పడిన సమయంలో నడుము విరిగినట్లు ఆయన చెప్పారు. ఇదే ప్రాంతంలో గతంలో నిర్మించిన శిథిలావస్థలో ఉన్న వంతెన తొలగించలేదని వాడుకలో ఉన్న వంతెన పైన కూడా వర్షపు నీరు నిలవడంతో త్వరితగతిన దెబ్బతినే పరిస్థితి ఉన్నదన్నారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన తగు నిర్ణయం తీసుకోవాలని ఆయన చెప్పారు.

# మద్యం.. ధ్వంసం..



**కాకినాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** సాధారణ ఎన్నికల కోడ్ సమయంలో స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యంను గురువారం కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట గ్రామం దగ్గర న్యూ ఎన్టీఆర్ బీచ్ ఎదురుగా రోడ్లు భవనాలు అతిథిగృహం సిమెంట్ రోడులో ధ్వంసం చేశారు.జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో కాకినాడ జిల్లా పరిధిలో ఉన్న సెబ్ స్టేషన్లు,శాంతిభద్రతల పోలీస్ స్టేషన్ ల సంబంధించిన 2024 ఎలక్షన్ పీరియడ్లో స్వాధీన పర్చుకున్న అక్రమ మద్యం సీసాలను మరియు నాటు సారాలను ధ్వంసం చేశారు.ఇందులో 1406 కేసులలో ( ఐడి, ఎండిపిఎల్, డిపిఎల్) నమోదు చేయబడిన 32,040.475 లీటర్ల సుమారు రూ.1,65,69000/- విలువచేసే అక్రమ మద్యం, నాటు సారాను ధ్వంసం చేశారు.ఈ కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ కె. శ్రీలక్ష్మి,సెబ్ సూపరింటెండెంట్ జె.రవికుమార్,అసిస్టెంట్ సెబ్ సూపరింటెండెంట్ ఎ. శ్రీరంగం దొర,కాకినాడ జిల్లాకు చెందిన సెబ్, పోలీస్ అధికారులు, సిబ్బంది సుమారు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమ నిధికి కృషి

**● కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి**



**కాకినాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** ఎన్నో వ్యయప్రయాసాలతో నిత్యం వార్తల సేకరణలో అలుపెరుగని పోరాట యోధులకు జీతాలు లేక యాజమాన్యాలు పట్టించుకోక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు అండగా నిలవాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు, రామచంద్రపురం నియోజకవర్గం శాసనసభ్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం నాడు కాకినాడ, కాకినాడ రూరల్ వర్కింగ్ జర్నలిస్టులు మంత్రివర్యుల గృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులు అందరికీ ప్రత్యేకమైన సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు భావించినట్లు తెలిపారు. త్వరలోనే జిల్లాల వారీగా జర్నలిస్టులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అనేక సమస్యలు ఎదుర్కొన్న జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను అర్హత కలిగిన దినపత్రికలకు అందించడం జరుగుతుందన్నారు. తద్వారా అర్హులైన జర్నలిస్టులందరకు మండలాల వారీగా ఇళ్ల స్థలాలను కేటాయించి గృహ నిర్మాణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండే జర్నలిస్టులకు జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. కాకినాడ జర్నలిస్ట్ స్కై లైన్ స్టాఫ్ రిపోర్టర్ కట్టా వెంకట రామారావును, రామచంద్రపురం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గుబ్బల రాము, పంపన శ్రీహరి,పెంకె శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన కమిషనర్, అధికారులు



**కాకినాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన షాన్ మోహన్ సగిలి ని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు ఇతర అధికారులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ లో వివిధ విభాగాధిపతులతో కలిసి కలెక్టర్ ను కలిసిన కమిషనర్ పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కాకినాడ నగరపాలక సంస్థ ఎస్ఈ పి. సత్యకుమారి, కార్యదర్శి ఎం. ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, స్మార్ట్ సిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం. వెంకటరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఈఈ మాధవి, వివిధ విభాగాధిపతులు ఉన్నారు.

## శ్రీ గంగా పార్వతీ సమేత అగస్తేశ్వర స్వామి ఆలయం చైర్మన్ గా బళ్ళ ప్రసాద్





**పెడన,జూన్ 27 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గంగా పార్వతీ సమేత అగస్తేశ్వర స్వామి మరియు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా పట్టణ ప్రముఖులు ప్రముఖ వ్యాపారవేత్త బళ్ళ ప్రసాద్ నియమితులయ్యారు. మొత్తం 23 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటయింది. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఈ కమిటీని ఏర్పాటు చేశారు. గురువారం నాడు ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరు బాధ్యతలు తీసుకున్నారు. బళ్ల ప్రసాద్ తోపాటు జయలక్ష్మి సొసైటీ మాజీ అధ్యక్షుడు చందన నారాయణరావు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కట్టా హేమ సుందర మూర్తి కమ్మగంటి వెంకటేశ్వరరావు మామిడి వరప్రసాదరావు కూనపరెడ్డి శ్రీనివాసరావు కోరుమిల్లి వెంకటస్వామి వాసా సాంబశివరావు తదితరులు కమిటీ సభ్యులుగా బాధ్యతలు తీసుకున్నారు. వీరిని బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాల్ రావు ఆలయ కార్య నిర్వహణ అధికారి తిక్కిశెట్టి రామ్మోహన్రావు తో పాటు పలువురు నాయకులు అభినందించారు.

## విద్యా రంగం ను రాష్టం లో అగ్రగామిగా నిలపాలి..

**● డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను......**



**విజయవాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ ని డెమొక్రటిక్ పి.ఆర్.టి యు,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి. శ్రీను ను సచివాలయం లో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను విద్యారంగంలో అగ్రగామిగా నిలపాలని సాధారణ విద్యా తో పాటు ఐటీ విద్యను మిళితం చేయాలని జీవో నెంబర్ 117 సమీక్ష చేయాలని అకడమిక్ క్యాలెండర్ ను ప్రకటించాలని పాఠశాల నిర్వహణ గ్రాంట్లు విడుదల చేయాలని మంత్రి లోకేష్ కు వివరించినట్లు డి.శ్రీను తెలిపారు.

# టిబిఎస్సీ లబ్ధిదారులకు నిధులు వెంటనే విడుదల చేయాలి

◆ పోస్టు కార్డ్స్ ద్వారా విన్నతులకు పిలుపునిచ్చిన శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్

**కుత్బుల్లాపూర్ జూన్ 27 (వార్తాప్రభ)** : తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ లో వివేకానంద విదేశీ విద్యా పథకం ద్వారా సాంక్షన్ లెటర్స్ పొంది సుమారు సంవత్సరం కావస్తున్నా ఇంకా నిధులు మంజూరు కాకపోవడంవల్ల వందలాది మంది అప్పులు చేసి విదేశాలకు ఉన్నత చదువులకు పంపిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే నిధులు విడుదల చేయాలని శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి మెయిల్ ద్వారా సందేశం పంపారు. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా ఎన్నో పేద కుటుంబాలకు లబ్ధి చేకూరిందని, గత సంవత్సర కాలంగా టిబిఎస్సీ నుండి ఎలాంటి సహకారం అందకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బెస్ట్ స్కీమ్ లో ఎంపికైన లబ్ధిదారులు తమవంతు వాటాను ఇప్పటికే బ్యాంకులో జమ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసి ఉన్నారని, అలాగే వివోఈఎస్ స్కీంకు ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు లక్షల రూపాయలు అప్పు తెచ్చి ఫీజులు చెల్లించారని, వారికి తక్షణమే న్యాయం చేయాలని కోరారు. బెస్ట్ స్కీమ్ మరియు వి ఓ ఈ ఎస్ ద్వారా 30 కోట్ల వరకు ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో వేయాల్సి ఉందని, అవి వెంటనే బిడిలీ చేయాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తుకు సేవాతత్పరులచే చైర్మన్ తో పాటు పాలకమండలిని మరియు జిల్లాలకు లేదా నియోజకవర్గానికి ఒక ఇంచార్జీని త్వరితగతిన నియమించి కార్యకలాపాలను పునరుద్ధరింప జేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సారి బడ్జెట్ లో బ్రాహ్మణుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేయాలని కృష్ణమోహన్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా పలు బ్రాహ్మణ సంఘాలు తమ ఆవేదనను ముఖ్యమంత్రికి చేరే విధంగా పోస్టు కార్డు సందేశాలను పంపించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని గోగులపాటి కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా బుధవారం నాడు ముఖ్యమంత్రికి అధికారిక మెయిల్ కు ఇమెయిల్ ద్వారా సందేశం పంపినట్టు తెలిపారు.

# కృషి, పట్టుదలకు ఆభరణమే అవార్డు!!

◆ చరిత్రలో నిలిచేది సమాజ స్ఫూర్తితో, సేవా స్ఫృహతో
◆ అత్యంత విలువైన రంగం విద్యారంగం
◆ ఏనుగు నరసింహారెడ్డి, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** కృషి, పట్టుదలకు ఆభరణమే అవార్డు అని అన్నారు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి 31వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై వివిధ రంగాలలో విశిష్ట కృషిచేస్తూ బాధ్యతతో కొనసాగుతున్నటువంటి వారికి అవార్డులు ప్రధానం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు....చరిత్రలో నిలిచేది సమాజ స్ఫూర్తితో, సేవా స్పృహతో అని తెలిపారు.అత్యంత విలువైన విద్యారంగంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి కృష్ణవేణి విద్యా సంస్థల చైర్మన్ శ్రీ బాలాజీ జూనియర్ కళాశాల డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్ సంస్థ ఆధ్వర్యంలో అవార్డు స్వీకరించడం శుభ పరిణామం అని, రాబోవు రోజుల్లో అవార్డు స్వీకరించిన వారు మరిన్ని సేవా కార్యక్రమాలతో నవనిర్మాణ సమాజం కోసం కృషి చేయాలి అని సూచించారు.

# జిల్లా కలెక్టర్ ని కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి ఏప్రిల్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గం లోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలైన అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ల కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని, నూతన లైబ్రరీ కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని, అల్వాల్ లోని పాత లైబ్రరీ భవనాన్ని పునర్నిర్మాణం చేయాలని, అల్వాల్ ముదిరాజ్ సంఘం కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించినా ఆ స్థలం వాళ్లకు అందజేయలేదని, మల్కాజిగిరి డివిజన్లోని ఎంఎంటీఎస్ రెండో ఫేస్ లో ఇండ్లు కోల్పోయిన వాళ్లకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటివరకు ఇయ్యలేదని, మల్కాజిగిరి నియోజకవర్గం లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, అల్వాల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ బేగంపేట్ నుండి అల్వాల్ లోనే పెట్టేలా చర్యలు తీసుకోవాలని, వాజ్పేయి నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ ఇంటర్ కాలేజీల సమస్యలు పరిష్కరించాలని, స్మశాన వాటికల సమస్యలు పరిష్కరించాలని, నూతనంగా నిర్మించబోయే తుర్కపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సంబంధించి భూ సేకరణ సమస్యను పరిష్కరించాలని, మల్కాజ్గిరి నియోజకవర్గంలోని చెరువులు కబ్జాలు కాకుండా చర్యలు తీసుకోవాలని ఇలా అనేకమైన అంశాలు కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లారని, కలెక్టర్ గౌతమ్ కూడా సానుకూలంగా స్పందించి వీలైన తొందర్లోనే సమస్యలన్నీ పరిష్కారం కోసం కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కిషోర్, మేకల రాము యాదవ్, ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరుశురాం, జీ కే హనుమంతరావు, జేఏసీ వెంకన్న, అరుణ్ రావు, కరమ్ చంద్, డొల్లి రమేష్, ఢిల్లీ పరమేష్, మధు సుధన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, తులసి సురేష్, బాలకృష్ణ, సతీష్, తుపాకుల జనార్దన్, బైరి అనిల్, మోసిన్, ప్రభాకర్, మల్లేష్ గౌడ, తినకరన్ మరియు మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గంలోని వివిధ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు మెరుగు పరుస్తాం -కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జూన్ 27 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపన్ పల్లి గ్రామం లో రూ. 30.00 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మరియు రాజీవ్ నగర్ లో రూ. 15.00 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న భుగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులన గురువారం కాలనీ వాసులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డులు పనులను మరియు భుగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ గారు అధికారులకు ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌలికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,సీనియర్ నాయకులు,శ్రీనివాస్, ప్రభాకర్,మురగ,మన్నేరమేష్,రంగస్వామి,చిన్న శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, మల్లేష్,గోపన్ పల్లి,రాజీవ్ నగర్ కాలనీ వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల కోసం బ్రెస్ట్ క్యాన్సర్ మెడికల్ క్యాంపు!!

◆ చికిత్స కంటే నివారణ మంచిది
◆ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో "బ్రెస్ట్ క్యాన్సర్"పై అవగాహన
◆ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారం



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులు, ఉద్యోగుల యొక్క గృహిణుల కోసం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో హైదరాబాద్లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో బ్రెస్ట్ క్యాన్సర్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ టు జి ఎం సూర్యనారాయణ, ఆర్జీవన్ ఇంచార్జ్ జిఎం సైదులు, ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ హాజరయ్యారు. మెడికల్ క్యాంపు ప్రారంభించిన అనంతరం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ వైద్యురాలు శ్రవణ్ కుమారి రొమ్ము క్యాన్సర్ కు సంబంధించిన అంశాలపై పలు సూచనలను చేశారు. చికిత్స కంటే నివారణే ఉత్తమని తెలిపారు. వందమంది మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ అనేది అసంఖ్యాక మహిళలకు సంక్రమించే క్యాన్సర్లలో ఒకటి అని స్త్రీల వయస్సు పెరుగుతున్న కొద్దీ అధిక బరువు పెరగడం క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, కొవ్వు పదార్థాలు గల ఆహారం అధికంగా తినకపోవడం, గర్భం ధరించకపోవడం, అతిగా ఆల్కహాల్ తీసుకోకపోవడం, పొగ త్రాగుట తదితర వాటిలో కొన్ని నియమాలను పాటిస్తే బ్రెష్టు క్యాన్సర్ ను మొదటిలోనే అరికట్ట వచ్చని తెలిపారు. రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళల్లో 90% మందికి క్యాన్సర్ కుటుంబ చరిత్ర లేదని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అవగాహన లేకపోవడం, భయం, సామాజిక అపోహలు, ఆర్థిక పరిస్థితులు ,రొమ్ము క్యాన్సర్ యొక్క ప్రాబల్యాన్ని ప్రభావితం చేసే వివిధ కారణాలు గా చెప్పవచ్చు అని అన్నారు. ఇంకా ఈ మెడికల్ క్యాంపులో పలువురు సింగరేణి అధికారులు పాల్గొన్నారు.




# బాచుపల్లి ఫ్లైఓవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

హెచ్ఎండిఏ, జలమండలి, అటవీ, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం



**పేట్ బషీరాబాద్ జూన్ 27 (వార్తాప్రభ)** : కొంపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బాచుపల్లి ఫ్లైఓవర్, బాచుపల్లి - బౌరంపేట్, బహదూర్ పల్లి - కొంపల్లి రోడ్డు విస్తరణ పనులపై హెచ్ఎండిఏ, వాటర్ వర్క్స్, అటవీ, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 3.97 కోట్ల రూపాయలతో శంకుస్థాపన జరిగి నేటికీ పూర్తి కానీ బాచుపల్లి ఫ్లై ఓవర్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా బాచుపల్లి నుంచి మల్లంపేట వరకు 1.64 కోట్ల రూపాయలతో 1.20 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులను, మల్లంపేట్ నుంచి బౌరంపేట వరకు 2.07 కోట్ల రూపాయలతో సుమారు 4.80 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులు, గండి మైసమ్మ నుంచి బహదూర్ పల్లి వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనుల్లో ట్రాన్స్ఫార్మర్ల షిఫ్టింగ్, కరెంటు పోల్ షిఫ్టింగ్ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. దీంతోపాటు మియాపూర్ నుంచి గండి మైసమ్మ వరకు కల 13.3 కిలోమీటర్ల రోడ్డు విస్తరణలో భాగంగా 1.50 కిలోమీటర్లు, కొంపల్లి - బహదూర్ పల్లి 7 కిలోమీటర్ల మార్గంలో సుమారు 5.74 కోట్ల రూపాయలతో చేపట్టనున్న రోడ్డు వేస్తున్న పనుల్లో గల 2.8 కిలోమీటర్ల అటవీ శాఖ భూములకు అనుమతి తీసుకోని రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ, కొంపల్లి కమిషనర్ శ్రీహరి, ఎమ్మార్వో మతిన్, హెచ్ఎండిఏ అధికారులు యూసుఫ్ హుస్సేన్, అప్పారావు, హరికృష్ణ, వేణుగోపాలరావు, రమేష్ బాబు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సప్తగిరి కాలనీలో ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం.



**కూకట్ పల్లి,జూన్27 (వార్తాప్రభ)**:జూన్ 23వ తేదీ నుంచి జూలై ఆరవ తేదీ వరకు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాల సందర్భంగా గురువారం 27వ తేదీ సరికొండ సుదర్శన్ రావు శక్తి కేంద్రం పరిధిలో ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు నర్సింగరావు పర్యవేక్షణలో బూత్ అధ్యక్షులు వై భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలో నిర్వహించారు.తల్లోజు నరసింహ చారి, సరికొండ రవిశంకర్. ఈ ఏక్ పెడ్ మాక్ నామ్ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు . స్రవంతి, మురళి, సుబ్రహ్మణ్యం, మరియు స్థానికులు పాల్గొన్నారు.

# బ్యాటల్ ఫీల్డ్ స్పోర్ట్స్ ఏరీనాని ప్రారంభోత్సవం



**దుండిగల్ జూన్ 27 (వార్తాప్రభ)**: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ మల్లంపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాటల్ ఫీల్డ్ స్పోర్ట్స్ ఏరీనానీ గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ దైనందిక జీవితంలో క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొడినతాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదస్ వెంకటేష్, 130 డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, రంజిత్, భరత్, సాయి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుంది

◆ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ◆ సారెగూడెంలోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవం



**దుండిగల్ జోన్ 27 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సారెగూడెంలోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవ బోనాల పండుగ జాతరలో గురువారం ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్,బౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దుల బాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు శ్రీశైలం, వీరాస్వామి, నాగార్జున, రామ్ బాబు,పాక్స్ డైరెక్టర్లు వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చేందర్, అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ అభివృద్ధి మా లక్ష్యం..

-మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్,

-డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,

**జవహర్ నగర్,జూన్, 27:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులు కోసం గురువారం నాడు మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి ని మరియు మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి జవహర్ నగర్ అభివృద్ధి పనుల కొరకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా వారిని కోరారు. జవహర్ నగర్ ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం లభించాలని మరియు మున్సిపల్ అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, మరియు డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు లావణ్య, కూతాడి సాయి, పల్లపు రవి, మనోధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





# త్వరితగతిన డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.

**కూకట్ పల్లి, జూన్ 27 (వార్తాప్రభ)**:కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో అంతర్గత డ్రైనేజీ పొంగి పొర్లుతుందన్న విషయం తెలుసుకున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో కలిసి డ్రైనేజీ పొంగుతున్న ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విధంగా డ్రైనేజీ పొంగుతుంటే డ్రైనేజీ నీళ్లు ఇండ్లలోకి చేరుతుందని, అందువలన ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతారన్నారు. కావున వీలైనంత త్వరగా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని, 20 వేల లీటర్ల మంచినీళ్ళ వాడుకోవడం కోసం గత ప్రభుత్వం జీఓ జారీ చేసింది. అయినా వాటర్ వర్క్స్ అధికారులు గత ప్రభుత్వంలో వాడుకున్న నీటికి కూడా డబ్బులు కట్టమని ప్రజలకు పిడిస్తున్నారు. ఈ విధంగా ప్రజలను ఇబ్బందులు పెట్టి డబ్బులు తీసుకొవడం మంచి పద్దతి కాదని, పేదవారిని ఇబ్బంది పెట్టి అధికారులు డబ్బులు వసూలు చేస్తే ప్రజా ఉద్యమం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, వీరారెడ్డి, సయ్యద్ రియాజ్, రమేష్ , ముత్యాల దుర్గ మరియు జీహెచ్ఎంసీ అధికారులు డి.ఈ ఆనంద్, ఎ.ఈ.రంజిత్, జలమండలి అధికారులు విలయం ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## ముదిరి పాకాన వలంటీర్ల వ్యవహారం!

ఆంధ్రప్రదేశ్ లో 2019లో వైసీపీలో అధికారంలో వచ్చాక ప్రజలకు వారి ఇంటి ముంగిటే ప్రభుత్వ పథకాలను అందించడానికి వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గ్రామాల్లో అయితే ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వలంటీర్ చొప్పున, పట్టణాలు, నగరాలు అయితే ప్రతి 75 ఇళ్లకు ఒక వలంటీర్ చొప్పున నియమించింది. ఇలా మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 2.65 లక్షల మంది వలంటీర్లను వైసీపీ ప్రభుత్వం నియమించింది. వీరికి నెలకు రూ,5 చొప్పున గౌరవ వేతనం అందించింది. వలంటీర్ల ద్వారానే వైసీపీ పాలనలో లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దే పింఛన్లను అందజేశారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిదారులను గుర్తించడం, వారి బయోమెట్రిక్ తీసుకోవడం వంటి పనులను కూడా వలంటీర్లే చేపట్టారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఏపీ అసెంబ్లీ ఎన్నికల ముందు వలంటీర్లను ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములను చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఏపీ ఎన్నికల మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ తదితరుల నేతృత్వంలోని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ హైకోర్టు తలుపుతట్టింది. అలాగే వలంటీర్ల ద్వారా పింఛన్ల ప్రక్రియను నిలిపేయాలని.. వలంటీర్లను ఉపయోగించుకుని ఎన్నికల్లో వైసీపీ లాభపడే ప్రమాదం ఉందని కోర్టుకు నివేదించింది. ఈ నేపథ్యంలో వలంటీర్లకు ఎన్నికల విధులు అప్పగించవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘం వలంటీర్లకు ఎలాంటి ఎన్నికల విధులు కేటాయించవద్దని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా పింఛన్ల పంపిణీ నుంచి కూడా వలంటీర్లను ఎన్నికలు జరిగిన మే, జూన్ నెలలకు తప్పించింది. మరోవైపు జనసేనాని పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు వలంటీర్ వ్యవస్థపై విరుచుకుపడ్డారు. వలంటీర్ల ద్వారా ప్రభుత్వం డేటాను సేకరిస్తోందని.. ఈ డేటా అంతా హైదరాబాద్ లో వైసీపీ నేత నిర్వహిస్తున్న డేటా సెంటర్ కు చేరుతోందని బాంబుపేల్చారు. అంతేకాకుండా ఏపీలో 30 వేల మంది మహిళలు అదృశ్యమవ్వడం వెనుక వలంటీర్ల పాత్ర ఉందన్నారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పై కొందరు వలంటీర్లతో పోలీసులకు ఫిర్యాదులు కూడా చేయించారు. ఇంకోవైపు తాము అధికారంలోకి వస్తే వలంటీర్లకు వైసీపీ ప్రభుత్వం అందించిన రూ.5 వేలను రూ.10 వేలకు పెంచుతామని టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చినా వలంటీర్ల వ్యవహారాన్ని కూటమి ప్రభుత్వం తేల్చడం లేదు. కాగా జూలై నెలకు కూడా పింఛన్ల పంపిణీ నుంచి వలంటీర్లను ప్రభుత్వం తప్పించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దే పింఛన్ల పంపిణీని చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు వైసీపీ కార్యకర్తలనే వలంటీర్లుగా నియమించారని.. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని ఒక వ్యక్తి తాజాగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వైసీపీ కార్యకర్తలు, ఆ పార్టీ సానుభూతిపరులకే వలంటీర్ పోస్టులు దక్కాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. వలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఎలా స్పందిస్తుదనేది ఆసక్తికరంగా మారింది. చంద్రబాబు ఇప్పటికే వలంటీర్లకు హామీ ఇచ్చి ఉన్నారు. ఇప్పుడు వలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తూ ఆయన నిర్ణయం తీసుకుంటే మాట ఇచ్చి తప్పినవారిగా ఆయనపై విమర్శలు వ్యక్తమవుతాయి. కొనసాగించడానికి అంగీకరిస్తే.. ఇప్పుడున్న వలంటీర్లను యథావిధిగా కొనసాగిస్తారా లేక వారిని మార్చేస్తారా? లేక కొత్త వలంటీర్ విధానాన్ని ప్రవేశపెడతారా అనేది తేలాల్సి ఉంది. మరోవైపు వైసీపీ ఇప్పటికే విమర్శానాస్త్రాలు ఎక్కుపెట్టింది. చంద్రబాబును నమ్మి వలంటీర్లు మోసపోయారని చెబుతోంది. పింఛన్ల పంపిణీ నుంచి వలంటీర్లను తప్పించడమే ఇందుకు నిదర్శనమని అంటోంది. ఈ నేపథ్యంలో వలంటీర్ వ్యవస్థ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వం ఎలా ముందుకు వెళ్తుందో వేచిచూడాల్సిందే.

## టూరిజం హబ్ గా ములుగు జిల్లాను ఏర్పాటు చేయడానికి ప్రణాళికాలు సిద్ధం చేయండి

◆ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాను టూరిజం హబ్ గా ఏర్పాటు చేయడానికి ప్రణాళికాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్లో జిల్లాలోని పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయుటకుగాను జిల్లా టూరిజం మేనేజింగ్మెంట్ కమిటి ఏర్పాటు చేసి సమీక్ష సమావేశంను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గట్టమ్మ దేవాలయం, రామప్ప దేవాలయం, లక్నవరం, తాడ్వాయి లోని బ్లాక్ బెర్రీ ఇలాండ్, బొగత, మల్లూరు దేవాలయం, కిన్నెరసాని స్టాటింగ్ పాయింట్ ఐన లవ్వాల, ట్రిక్కింగ్ జిల్లాలో ఉన్న తదితర టూరిజం స్థలాలను గుర్తించి, జిల్లాలో ఉన్న టూరిజం స్థలాలను రూట్ మ్యాప్ కమిటి తయారు చేయాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో కొత్త ఆలోచనలతో 15 రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్ డి ఓ సత్యా పాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా టూరిజం అధికారి శివాజీ, పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపర్ ఇండెంట్ శివ కుమార్, డిప్యూటీ ఎస్ ఓ లక్ష్మినారాయణ, టూరిజం ఏ ఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నాయకుడికి జితేంద్రగౌడ్ నివాళి



**గుంతకల్లు జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుంతకల్లు పట్టణంలోని సీపీఐ సీనియర్ నాయకులు అబ్దుల్ వహాబ్ మృత దేహానికి బుధవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జగదీష్ కూడా వహాబ్ ఇంటికి వెళ్లి పార్టీ జెండాను మృతదేహానికి కప్పి నివాళులు అర్పించారు. వహాబ్ కార్మికులు సమస్యలపై ఎనలేని పోరాటాలు చేశారని జగదీష్ కొనియాడారు. ఆయనతో పాటు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## పర్యాటకులుగా ప్రపంచ రికార్డు సృష్టించిన బెజవాడ కు చెందిన ఇద్దరు మిత్రులు

### పర్యాటకులను అభినందించిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు



**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత దేశంలో వున్న ప్రపంచ వారసత్వ సంపద పట్ల భారతీయుల్లో అవగాహన కల్పించే దిశగా భారత దేశంలో వున్న పురాతన ప్రపంచ వారసత్వ కట్టడాలను అతి తక్కువ సమయంలో సందర్శించి రికార్డు సృష్టించిన బెజవాడ కు చెందిన ఇద్దరు మిత్రులను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు గురువారం అభినందించారు. ఇలాంటి రికార్డుల ను ఇంకా ఇంకా ఎన్నో సృష్టించాలని ఆయన ఆ ఇద్దరు మిత్రులను దీవించారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఉత్పత్తులు డిస్పాచ్ విభాగంలో గత 12 సంవత్సరాలుగా రోజువారీ పనివారాలుగా విధులు నిర్వహిస్తున్న మోటపోతుల ఉదయ్ నాగభూషణం (29),షేక్ నాయుమ్ పాషా (30) గత కొన్ని సంవత్సరాలుగా భారత దేశంలో చారిత్రాత్మక ప్రదేశాలు పర్యటించడం అలవాటుగా మారింది. ఈ నేపథ్యంలో ప్రపంచ వారసత్వం సంపదగా ప్రకటించిన పురాతన కట్టడాలను భారత కరెన్సీ నోట్లు పై ముద్రించిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని ఆ ఇద్దరు మిత్రులు అతి తక్కువ సమయంలో వాటిన్నింటినీ పర్యటించారు. రూ 10 పై ముద్రించిన కోణార్క్ సూర్య దేవాలయం, రూ 20 పై ముద్రించిన ఎల్లోరా గృహాలు,రూ50 పై ముద్రించిన హంపిలోని రాతి రథం, రూ 100 పై ముద్రించిన గుజరాత్ లోని రాణికి వావ్,రూ 200 పై ముద్రించిన భోపాల్ లోని సంచి స్థూపా, రూ 500 పై ముద్రించిన న్యూ ఢిల్లీలో ని ఎర్రకోట, పర్యాటక ప్రదేశాలు అతి తక్కువ సమయంలో సందర్శించడం జరిగింది. దాంతో ఇలాంటి అరుదైన రికార్డు సాధించినందుకు ఈ ఇద్దరికీ వరల్డ్ రికార్డు ఇండియా, ఇండియాస్ వరల్డ్ రికార్డు, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్,ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, సాధించారు. ఐతే తమ కృష్ణా మిల్క్ యూనియన్ లో పని చేస్తున్న ఈ ఇద్దరు యువకులు గురువారం మర్యాద పూర్వకంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు ని ఆయన ఛాంబరులో కలవగా వారిని ఆయన అభినందించారు.

## జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగస్వాములుకండి

■ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పిలుపు



**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో ప్రజలకు పారదర్శకమైన సేవలందించడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాలను సాధిస్తూ జిల్లా సమగ్రాభివృద్ధికి సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా నూతన కలెక్టర్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి.సృజనను ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ ఆధ్వర్యంలో జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు గురువారం కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గతంలో విజయవాడ సబ్ కలెక్టర్గా పనిచేసిన సమయంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు ఎంతో సహకరించారన్నారు. సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమన్నారు. జిల్లా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ పారదర్శకత, నిబద్ధతతో సేవలందిస్తూ జిల్లా యంత్రాంగం అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించేందుకు ఉద్యోగులు సదా సిద్ధంగా ఉంటారన్నారు. అత్యంత కీలకమైన విజయవాడలో అధికారులు, ఉద్యోగులు సమర్థవంతంగా సేవలందించి జిల్లా అభివృద్ధిలో కీలక భాగస్వాములమవుతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ను కలిసిన వారిలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇక్బాల్, పి.రమేష్, బి.సతీష్ కుమార్, ఎం.రాజుబాబు, డి.విశ్వనాథ్, బీవీ రమణ, మహిళా ప్రతినిధి కె.శివలీల, నగర కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్కే నజీరుద్దీన్, వి.రాజశేఖర్, వేమూరి ప్రసాద్, దిలీప్ కుమార్, కె.మధుసూదనరావు, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి సాంబశివ, సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే జానీ బాషా, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధి సాయిరాం, ఎన్జీవో మాజీ కార్యవర్గ సభ్యులు బి.సత్యనారాయణరెడ్డి, ఎం.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టిపెట్టండి

◆ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి.

◆ ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ)పై అధికారులతో కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో అభివృద్ధి ప్రణాళికల అమలుపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని... సంపూర్ణతా అభియాన్లో భాగంగా నిర్దేశించిన సూచికల్లో ప్రగతిపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన సూచించారు. గురువారం న్యూఢిల్లీ నుంచి నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం ఆకాంక్షిత జిల్లాలు, బ్లాక్లలో పురోగతిపై ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వర్చువల్ సమావేశానికి కలెక్టర్ సృజన.. అధికారులతో కలిసి కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ గత అక్టోబర్లో 100 ఆకాంక్షిత బ్లాకులను ఎంపిక చేయగా.. ఈ జాబితాలో ఎన్టీఆర్ జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆకాంక్షిత బ్లాక్లలో వివిధ సూచికల్లో ప్రగతిపై నీతి ఆయోగ్ సీఈవో సూచనలు చేశారు. అదే విధంగా సంపూర్ణతా అభియాన్ కింద ఆరు సూచికల్లో ప్రగతికి అనుసరించాల్సిన ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ సృజన క్షేత్రస్థాయి అధికారులకు సూచనలు చేశారు. ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో 9 రంగాలు, 40 సూచికల్లో ప్రగతికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించడంలో సమర్థత చూపాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంపూర్ణతా అభియాన్ చొరవ కింద ప్రధానంగా గర్భిణీల రిజిస్ట్రేషన్, వారికి ఆరోగ్యం పరంగా అవసరమైన సేవలు అందించడం, పోషకాహారం అందించడంబీ హైపర్ టెన్షన్, మధుమేహం స్క్రీనింగ్, రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందించడం, ఎస్హెచ్జీలకు రివాల్వింగ్ ఫండ్ సూచికలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. జులై 1 నుంచి మూడు నెలల పాటు ప్రత్యేకంగా కృషిచేసి ఈ సూచికలకు సంబంధించి 100 శాతం లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జులై 4న ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి.. లోగో ఆవిష్కరణ, సెల్ఫీ స్టాండ్లు వంటివి ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ జి.సృజన సూచించారు. వర్చువల్ సమావేశంలో సీపీవో వై.శ్రీలత, పెనుగంచిప్రోలు ఎంపీడీవో సాయి హర్ష, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో పి.ఉమాదేవి, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ మోహన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట మండల కేంద్రంలో నాగన్న బావిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కామారెడ్డి జిల్లాలో ప్రాచీన కట్టడాలను పరిరక్షించడానికి స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కొని యాడారు. ప్రాచీన కట్టడాలను భావితరాలకు తెలియ జేయ డానికి స్వచ్ఛంద సంస్థలు వాటిని పునరుద్ధరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా నాగన్న బావికి వెళ్లడానికి పర్మేషన్ రోడ్డు వేయాలని అధికారులకు చెప్పారు. రోడ్డు కిరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా మొక్కలు నాటాలని సూచించారు. నాలుగు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. బావి చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా పూడికతీత పనులు చేపట్టడం ద్వారా బావిలో వర్షపు నీరు నిలిచి సమీపంలోని బోర్లలో భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. పునరుద్ధరణ చేసిన తీరును స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కలెక్టర్ కు వివరించారు. లింగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మతు పనులను కలెక్టర్ పరిశీలించారు. స్లాబు మరమ్మత్తులు, తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తయినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం వండే విధానాన్ని చూశారు. రుచికరమైన వంటలు ఉండాలని ఉండాలని ఏజెన్సీ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు గణితం బోధించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. వారికి నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న వసతులను, మందులు, సిబ్బంది వివరాలను జిల్లా ఉప వైద్యాధికారి శోభా రాణిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాల్లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఉన్నాయని, వాటిని తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా మార్చాలని పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్ ను ఆదేశించారు. కార్యక్రమంలో డిఎల్పిఓ సురేందర్, ఎంపీపీ గరీబున్నిసా, ఎంపీడీవో నరేష్, మండల విద్యాధికారి రామస్వామి, పంచాయతీ రాజ్ ఎఈ రాకేష్, వైద్యాధికారిని హిమబిందు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ ప్రేమ వృద్ధాశ్రమానికి రూ 25 వేల విలువైన నిత్యావసర సరుకులు అందజేత



**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమ్మసేవ చారిటబుల్ ట్రస్ట్" వారి సామాజిక సేవాకార్యక్రమములో భాగముగా వాంబే కాలనీలో ఉన్న " అమ్మ ప్రేమ వృద్ధుల ఆశ్రమము"కు సునీత కుమారి,బి సోయి, మరియు రాయన అరుణ్ కుమార్ సహాయ సహకారములతో వృద్ధాశ్రమమునకు కావలిసిన 25,000 రూపాయల విలువ చేసే నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను అమ్మ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. "ఆర్. మాధవ" చేతుల మీద అమ్మ ప్రేమ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమములో ఎస్ కె గాలిబ్ షాహిద్ , బెవర కృష్ణ , ఇబ్రహీం, అశోక్ మరియు సాయి పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ





**చేజర్ల జూన్ 27 (వార్తా ప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల గ్రామ పంచాయతీ లోని అరుంధతీయ వాడలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు చేజర్ల గ్రామ పంచాయతీ 9.వార్డు సభ్యురాలు సోమవరపు సంగీత గత 4 సంవత్సరాల నుంచి విద్యార్థులకు అవసరమైనటువంటి విద్యా సామాగ్రి పలకలు నోట్ బుక్స్ పెన్సిల్స్ జామెంట్రీ బాక్స్ బలపం ఇంకా వారికి అవసరమైనటువంటి విద్యాసామాగ్రిని అందిస్తున్నారు. అదేవిదంగా గురువారం ప్రాథమిక పాఠశాలలో విద్యాసామాగ్రి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రమణారెడ్డి తెలుగుదేశం పార్టీ చేజర్ల మండల దళిత నాయకుడు సోమవరపు హజరత్ స్కూల్ వైస్ ప్రెసిడెంట్ ఆత్మకూరు భాగ్యమ్మ కాలనీవాసులు కాకుమూరి జయరామయ్య ఆంజనేయులు ఆత్మకూరు రవికుమార్ సుబ్బరాయుడు వెంకట కృష్ణయ్య అర్జున్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెదేపా వీరాభిమాని మృతి

### నివాళులు అర్పిచిన తెదేపా నాయకులు



**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 44 డివిజన్ లేబర్ కాలనీలో టీడీపీ అభిమాని నిమ్మకాయల రాము మృతి చెందారు. డివిజన్ తెదేపా నాయకులు కుప్పిలి నాగబాబు నివాళులు అర్పించడమే కాకుండా ఆర్థిక సహాయం కూడా అందించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడ శ్రీనివాస్ , గౌరీ సూరిబాబు , మల్లి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో తాండవాసులకు బస్ సౌకర్యం

**హుస్నాబాద్ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పెద్ద తండా గ్రామానికి ఆర్టీసీ బస్ రావడం లేదని, బస్ సౌకర్యం కోసం పెద్ద తండా ముఖ్య కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్, రాంబాబు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గిరిజన తండా అయినా పెద్దతండాకు వెంటనే బస్సు సౌకర్యాన్ని కల్పించాలని హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేష్ ను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు డిఎం వెంకటేష్ పెద్ద తండా, గిరిజన తండాలను సందర్శించి శుక్రవారం నుండి పెద్దతండాకు ఆర్టీసీ బస్సు వస్తుందని వెల్లడించారు. ఈ మేరకు డీఎం వెంకటేష్ తో కలిసి కాంగ్రెస్ ముఖ్య నాయకులు, స్థానిక పెద్ద తండా నాయకులు, భాస్కర్ నాయక్ తండాలో బస్ రూట్ ను పరిశీలించారు. శుక్రవారం నుండి పెద్ద తండాకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం పట్ల తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. డిఎం రూట్ మ్యాప్ చూసిన కార్యక్రమంలో గిరిజన నాయకులు భాస్కర్ నాయక్, రాంబాబు, తండా నాయకులు, తదితరులు ఉన్నారు.

## అమ్మ ప్రబోధం




సజ్జనుల సహవాసం
సమకూర్చు సంతోషం
దుష్టుల సాంగత్యం
సాగనంపు వనవాసం
అమూల్యం దరహాసం
మోములో మధుమాసం
అందాల ఇంద్రచాపం
వెలుగులీను మణిదీపం
బాల్యమే బంగారం
బ్రతుకులో సింగారం
భగవంతుని బహుమానం
స్వర్గంతో సమానం
కలసుంటే ఇల నాకం
లేకుంటే యమలోకం
గుండెల్లో పెను భారం
దిచ్చుకుంటే సుదూరం

–గద్వాల సోమన్న,
9966414580



# కన్వర్ యాత్ర ఎప్పుడు ప్రారంభం అవుతుంది?

## ఈ యాత్ర విశిష్టత.. నియమాలు ఏమిటంటే..

హిందూ మతంలో శ్రావణ మాసానికి విశిష్ట స్థానం ఉంది. పూజలు తీర్థయాత్రాలతో పాటు పెళ్ళిళ్ళు వంటి ఫంక్షన్లకు కూడా శ్రావణ మాసం వేదిక అని చెప్పవచ్చు. శ్రావణ మాసం ప్రరంభంతోనే ఉత్తరాదిలో కన్వర యాత్ర ప్రారంభమవుతుంది. కన్వర యాత్ర వస్తుందంటే చాలు శివభక్తుల్లోనూ అత్యుత్సాహం నెలకొంటుంది. ప్రతి సంవత్సరం లక్షలాది కన్వాడీలు హరిద్వార్ నుంచి గంగాజలం తీసుకుని తమ ప్రాంతంలోని శివాలయాలకు వెళ్లి శివలింగానికి జలాభిషేకం చేస్తారు. కన్వర యాత్రకు సంబంధించి అనేక ముఖ్యమైన నియమాలు గ్రంధాలలో పేర్కొనబడ్డాయి. ఈ యాత్రా సమయంలో పాటించాల్సినవి నియమాలు చాలా ముఖ్యమైనవి. కన్వర యాత్ర నియమాలలో ఎటువంటి సడలింపు లేదు. వీటిని ఉల్లంఘిస్తే ఆ భక్తులు శివుడి ఆగ్రహానికి గురి కావాల్సిందే అని అంటారు. కన్వర యాత్రను పూర్తి చేసిన భక్తులపై భోలాశంకరుడు ప్రత్యేక ఆశీస్సులు కురుస్తాయని నమ్ముతారు. వేల్లల్లో కాదు లక్షల్లో ప్రజలు కావిడిను తీసుకొని కాలినడకన కన్వర యాత్రకు బయలుదేరి వెళ్తారు. గంగానది నుంచి నీరు తెచ్చి శివునికి నీరు సమర్పిస్తారు. ఈ సంవత్సరం కన్వర యాత్ర 22వ తేదీ జూలై 2024 నుండి ప్రారంభమవుతుంది. ఈ యాత్ర శ్రావణ శివరాత్రి 2 ఆగస్టు 2024న ముగుస్తుంది. కావిడి యాత్ర ఒక తీర్థయాత్రగా పరిగణించబడుతుంది. ఈ యాత్ర కోసం భక్తులు ఏడాది పొడవునా వేచి ఉంటారు. కన్వర యాత్ర ఎలా ఉంది? శ్రావణ మాసంలో శివభక్తులు గంగానది వద్దకు వెళ్లి నదిలోని గంగా జలాన్ని కలశంలో నింపి కావిడి కట్టి తమ భుజాలపై వేలాడదీసుకుని తమ తమ ప్రాంతాల్లోని శివాలయానికి తీసుకొచ్చి శివలింగానికి గంగాజలాన్ని సమర్పిస్తారు. గ్రంధాల ప్రకారం పరశురాముడు ఈ కన్వర యాత్రను మొదట ప్రారంభించాడు. పరశురాముడు గర్హ్ ముక్తేశ్వర్ ధామ్ నుంచి గంగాజలాన్ని తీసుకువచ్చాడు .. ఈ గంగాజలంతో యుపిలోని బాగ్‌పత్ సమీపంలో ఉన్న 'పుర మహాదేవుడిని అభిషేకించాడని నమ్మకం. అప్పటి నుంచి ఈ కన్వర యాత్ర చేసే సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. కన్వర యాత్ర నియమాలు కన్వర యాత్ర చేపట్టే భక్తులను కన్వరియా అంటారు. కన్వర్ యాత్రకు వెళ్లే భక్తులు ఈ కాలంలో ప్రత్యేక నియమాలను పాటించాలి. ఈ కాలంలో శివభక్తులందరూ కాలినడకన ప్రయాణించాలి. యాత్రలో భక్తులు సాత్విక ఆహారం తీసుకోవాలి. అలాగే విశ్రాంతి తీసుకునేటప్పుడు కావిడిని నేలపై ఉంచవద్దు. ఇలా చేస్తే కన్వర్ యాత్ర అసంపూర్ణంగా పరిగణించబడుతుంది. కన్వర యాత్ర సమయంలో భక్తులు ఎలాంటి మత్తు, మాంసం, మద్యం లేదా తామసిక ఆహారాన్ని తినకూడదు. కన్వర యాత్ర పూర్తిగా కాలినడకన జరుగుతుంది. ప్రయాణం ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు కాలినడకనే ప్రయాణం సాగుతుంది. ప్రయాణంలో ఎలాంటి వాహనం ఉపయోగించరు. కావిడి లోని కలశాల్లో గంగా లేదా ఏదైనా పవిత్ర నది నుండి మాత్రమే నీరు తీసుకుని రావాల్సి ఉంటుంది. అంతేకాదు కావిడిని స్నానం చేసిన తర్వాత మాత్రమే తాకాలి. కన్వర యాత్ర సమయంలో కావడిని నేలపై లేదా ఏ వేదికపైనైనా ఉంచకూడదని గుర్తుంచుకోవాలి. కావిడిని ఎల్లప్పుడూ స్టాండ్ లేదా కొమ్మకు వేలాడదీయండి. పొరపాటున కన్వర్‌ను నేలపై ఉంచినట్లయితే.. కన్వర్‌ను మళ్లీ పవిత్ర జలంతో నింపాలి. కన్వర్ యాత్రలో ప్రయాణిస్తున్నప్పుడు దారి పొడవునా ఓం నమ శివాయ అని జపిస్తూ ఉండాలి. అలాగే, కన్వర్‌ని ఎవరుబడితే వారు మోయకూడదని గుర్తుంచుకోవాలి.

# ఈ ఆలయంలో శివలింగం రోజుకి ఐదు రంగులను మార్చుకుంటుంది..

## శివయ్య అనుమతి లేనిదే ఆలయంలోకి అడుగు పెట్టలేం..

అన్ని మతాలు, విశ్వాసాలకు ప్రధానమైన, పవిత్రమైన ప్రార్థనా స్థలం ఆలయం. దేవుని దర్శనం కోసం లేదా ప్రార్థన కోసం మాత్రమే వెళ్ళకుండా దేవునికి కృతజ్ఞతలు తెలియజేయడానికి విలువైన, సురక్షితమైన ప్రదేశం దేవాలయం. మనసులో భక్తితో భగవంతుడిని ప్రార్థిస్తే ..మనలో ఉంటాడని నమ్మకం. కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తులను సంతృప్తి పరుస్తాడు. దేశంలోని మూల మూల్లో అంటే ఉత్తరం నుండి దక్షిణం వరకు, తూర్పు నుండి పడమర వరకు వివిధ రకాల దేవుళ్ల ఆలయాలు ఉన్నాయి. అయితే బహుశా దేశంలోనే అత్యధిక దేవాలయాలు శివాలయాలే. 12 జ్యోతిర్లింగ ఆలయాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలలో అద్భుత ఆలయాలు, శైవ క్షేత్రాలు ఉన్నాయి. ఇలాంటి శివాలయంలో కళ్యాణసుందరేశ్వర ఆలయం ఒకటి. ఇది తమిళనాడులోని కుంభకోణంలో ఉంది. అయితే ఈ ఆలయం శివుడు నివాసం అని నమ్ముతారు. ఈ దేవాలయానికి సంబంధించిన అనేక అద్భుతమైన కథలు వాడుకలో ఉన్నాయి. కళ్యాణసుందరేసర్ ఆలయం నల్లూరు లేదా తిరునల్లూరు తమిళనాడులోని కుంభకోణం శివార్లలోని నల్లూరులో ఉన్న శివునికి అంకితం చేయబడిన ఒక హిందూ దేవాలయం. శివుడిని కళ్యాణసుందరేసర్‌గా భార్య పార్వతిని గిరిసుందరిగా పూజిస్తారు. ఈ ఆలయం త్రిమూర్తుల్లో లయకారుడైన శివుని నివాసం. ఈ ఆలయాన్ని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. అంతేకాదు ఈ ఆలయం ప్రత్యేకమైన శిల్పాలు, శిల్పకళకు ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయాన్ని ఒక్కసారైనా తమ జీవితంలో దర్శించుకోవాలని శివయ్య భక్తులు కోరుకుంటారు. శివుడిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతారు. అంతేకాదు ఈ ఆలయానికి సంబంధించిన ఇతర కారణాలు కూడా అనేకం ఉన్నాయి., అవి తెలిస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే.. ఈ ఆలయాన్ని సందర్శించడానికి మరొక కారణం దీని చారిత్రక ప్రాముఖ్యత. సాధారణంగా ఈ పవిత్ర స్థలం శివుడు, కార్తికేయుడికి అంకితం చేయబడింది. ఈ ఆలయాన్ని పాండ్య రాజవంశంలోని మొదటి చోళుడు వెయ్యి సంవత్సరాల క్రితం నిర్మించాడు. ఈ పురాతన ఆలయం అనేక సార్లు ధ్వంసం చేయబడింది. పునరుద్ధరించబడిందని చరిత్రకారుల కథనం. చాలా మందికి తెలియకపోవచ్చు ఈ ఆలయం ఉత్తరాన ఉన్న కాశీ విశ్వనాథ దేవాలయం వలె దక్షిణాన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. కళ్యాణసుందరేసర్ ఆలయాన్ని "బ్లాక్ పగోడా" అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఇక్కడ రెండు నల్లరాతి లింగాలు ఉన్నాయి. ఒకటి ప్రధాన గర్భగుడిలో ఉంది. ఇది బంగారంతో కప్పబడి ఉంటుంది. మరొకటి ఆలయ ప్రాంగణంలోని ప్రవేశ ద్వారం దగ్గర ప్రతిష్టంబడి ఉంది. విశేషమేమిటంటే ప్రతిరోజు ఉదయం 5 గంటలకు రెండవ శివలింగాన్ని గంధపు పూతతో కప్పుతారు. ఉదయం 9 గంటలకు ఈ శివలింగం బంగారంలా కనిపిస్తుంది. ఈ ఆలయంలోని శివలింగం రోజుకు ఐదుసార్లు తన రంగుని మార్చుకుని వివిధ రూపాల్లో దర్శనం ఇస్తుందని చెబుతారు. అంటే ఇక్కడ శివలింగం తన రూపాన్ని ఐదుసార్లు మార్చుకుంటుంది. దీంతో ఈ శివలింగం ఇతర శివాలయాలకు భిన్నంగా ఉంటుంది.

# రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించాలి

◆ షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిలో తనిఖీ చేసిన పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి





**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించాలని షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి వైద్య అధికారులకి ఎమ్మెల్యే సుజనా చౌదరి హెచ్చరికలు జారీ చేశారు.గురువారం కొత్తపేటలోని షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి ని ఆయన తనిఖీలు చేశారు.ఆస్పత్రిలో ఉన్న పేషంట్లతో వైద్యం ఏ విధంగా అందుతోందని, వైద్య సిబ్బంది సహకరిస్తున్నారా.. లేదా వైద్య సిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు.. ఏ ఆరోగ్య సమస్యతో ఆసుపత్రికి విచ్చేశారు మందులన్నీ ఇస్తున్నారా. రక్త పరీక్షలు ఏ విధంగా సేకరిస్తున్నారు..అనే విషయాలపై నేరుగా పేషెంట్లు తో మాట్లాడుతూ ఇదే సందర్భంలో వైద్య అధికారులతో సుజనా చౌదరి తగు సూచనలు చేశారు .ఆసుపత్రికి విచ్చేసిన వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని మంచి మందులు ఇవ్వాలని ఆస్పత్రి సూపరిండెంట్ శాంతి కిరణ్ కు తెలియజేశారు. ఆస్పత్రిలో నెలకొన్న పలు సమస్యలపై జిల్లా కోఆర్డినేటర్ ( హెల్త్ సర్వీసెస్) చిన కోటి నాయక్ తో చర్చించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెడ్ నర్స్ వెంకటేశ్వరమ్మ, నాగరాజు లలిత తదితర సిబ్బందితో పాటు మాట్లాడారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి మీడియాతో మాట్లాడుతూ షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిలో అన్ని సమస్యలుగానే ఉన్నాయి అవకతవకలు ఉన్నాయి తగిన చర్యలు తీసుకుంటానని ఈ పశ్చిమ నియోజకవర్గంలో రెండు లక్షల 50 వేల మంది ఉన్నారు వీళ్ళకి 25 వేల మందికి ఒక హాస్పిటలని తర్వాత పదివేల మందికి ఒక హాస్పటల్ ఏర్పాటు చేయాలని ఏదైతే ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కి తెలియపరిచి ప్రత్యేకమైన పశ్చిమ నియోజకవర్గం లో మంచి మెరుగైన హాస్పిటల్ ని అభివృద్ధిగా అందిస్తానని మీడియాతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ బేక్ జనసేన పార్టీ ఆంధ్ర సెంట్రల్ జోన్ కన్వీనర్ బాడితి శంకర్ 49 డివిజన్ కార్పొరేటర్ బొల్ల విజయ్ కుమార్ 50 డివిజన్ కార్పొరేటర్ బోయ సత్య బాబు 37వ డివిజన్ మండల అధ్యక్షుడు నీలం రాగూర్ టిడిపి కార్పొరేటర్ ఉమ్మడి చంటి ఎన్టీఆర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఓబీసీ మచ్చ రాష్ట్ర కోశాధికారి బి ఎస్ కే పట్నాయక్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి, బిజెపి కార్యదర్శి ఉమాకాంత్ బిజెపి నాయకులు పిచ్చయ్య బిజెపి నాయకులు బేస్ కంటేశ్వరుడు బిజెపి నాయకులు పైలా సతీషు టిడిపి నాయకులు వివిధ డివిజన్ అధ్యక్షులు బిజెపి నాయకులు వివిధ డివిజన్ అధ్యక్షులు జనసేన నాయకులు వివిధ డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవు

- దయేరియా ప్రబలకుండా అప్రమత్తంగా ఉండండి
- దయేరియాపై పర్యవేక్షణకు డిహెచ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కమిటీ
- సమాచారం వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి
- రానున్న మూడు నెలలూ అప్రమత్తంగా ఉండాలి
- సురక్షితంగా లేని నీటి వనరుల్ని తనిఖీచేసి సర్టిపై చెయ్యాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో హెచ్వోలకు కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాలు



**అమరావతి జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డయేరియా విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యల్ని తీసుకోవాల్సి ఉంటుందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ హెచ్చరించారు. డయేరియా ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంగళగిరి ఎపిఐఐసి టవర్స్‌లోని వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయం నుండి అన్ని జిల్లాల వైద్య ఆరోగ్య శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డయేరియాను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కమిటీని నియమిస్తున్నట్టు ఈ సందర్భంగా కమీషనర్ ప్రకటించారు.రాష్ట్రంలో డయేరియా ప్రబలినట్లు సమాచారం వచ్చిన వెంటనే యుద్ధప్రాదిపదికన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సురక్షితంగా లేని నీటి వనరుల్ని(అన్ సేఫ్ డ్రింకింగ్ వాటర్ సోర్సెస్) తనిఖీ చేసి ధ్రువీకరించాలని(సర్టిఫై) జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారుల్ని ఆదేశించారు. డయేరియా ప్రబలిన తర్వాత హడావుడి చేయడం కంటే క్షేత్ర స్థాయిలో ముందస్తు చర్యలు తీసుకోవాలని, డయారియాపై ప్రత్యేకించి ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలు సమర్ధవంతంగా(యాక్టివ్‌గా) పనిచేయాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లిన డయేరియా కేసుల గురించి కూడా వెనువెంటనే సమాచారాన్ని తెలియజేయాలని, సమాచారం ఇవ్వని పక్షంలో యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని కమీషనర్ స్పష్టం చేశారు. జిజిహెచ్ ల సూపరింటెండెంట్లు నుండి కూడా ఎప్పటికప్పుడు సమచారాన్ని డిఎంహెచ్వోలు తెప్పించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ డయేరియా ప్రబలినా వెనువెంటనే సమాచారాన్ని రాష్ట్ర కార్యాలయానికి తెలియజేయాలని, లేనిపక్షంలోసంబంధిత డిఎంహెచ్వోలపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడమన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడే డయారియాపై డిప్యూటీ సిఎం మరియు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి, వైద్య ఆరోగ్య పట్టణాభివృద్ధి శాఖల మంత్రులు, సియస్, స్పెషల్ సియస్, ప్రన్సిపల్ సెక్రటరీలతో సమావేశం జరిగిందినీ, అటుతర్వాత జిల్లా కలెక్టర్లతో సియస్ సమీక్ష, వెనువెంటనే వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షించారని ఆయన గుర్తు చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నీటి పరీక్షలు సరిగా చేస్తున్నదీ లేనిదీ డిఎంహెచ్వోలు పర్యవేక్షించాలని, సంబంధిత పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ దీనికి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 271 సురక్షితంగా లేని నీటి వనరుల్ని గుర్తించారనీ, వీటిని పరీక్షించాక ప్రత్యామ్నాయ సురక్షిత నీటి వనరుల్ని అందుబాటులోకి తీసుకురావాలనీ ఇప్పటికే ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నీటి పరీక్షలు సక్రమంగా చెయ్యని సిహెచ్వోలపై చర్యలు తీసుకుంటామనీ, పర్యవేక్షణ లోపం ఉంటే సంబంధిత పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ పైనా చర్యలు తీసుకోవాలని డిహెచ్‌ని ఆదేశించారు. కాలానుగుణ(సీజనల్) వ్యాధులు, కీటక జనిత(వెక్టార్ బోర్న్)వ్యాధుల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్థులకు నెలాఖరులోగా గుర్తింపు కార్డుల్ని సిద్ధం చేయాలనీ, జులై 1నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులకు కమీషనర్ సూచించారు. సున్నా ప్రసవాలున్న(జీరో డెలివరీస్) తిరుపతి, శ్రీకాకుళం జిల్లాల డిఎంహెచ్వోలు సంబంధిత పిహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లతో సమావేశమై తక్షణ చర్యలు తీసుకోవాని ఆదేశించారు. పీహెచ్సీల్లో ప్రసవాలు జరిగేలా గర్భిణిలకు తగిన అవగాహన కల్పించడంతో పాటు, వారిలో నమ్మకాన్ని (కాన్ఫిడెన్స్) కలిగించేలా మెడికల్ ఆఫీసర్లు తమవంతు బాధ్యతను నిర్వహించాలన్నారు. ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్, నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ ఎం.శ్రీనివాసరావు, సిఎఓ ఆర్ .గణపతిరావు, డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణ్యేశ్వరి, డీడీలు, పీఓలు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచండి-బి.హెచ్.ఎస్.ఎస్.ఎన్ మూర్తి



**జి.కొండూరు:జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గ్రామాలలో మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని డి ఎల్ పి ఓ బి.హెచ్.ఎస్.ఎస్. ఎన్ మూర్తి గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం ఆయన మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో మంచినీటి ట్యాంకులను పరిశీలించారు.వర్షాకాలం కావడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. క్లోరినేషన్ చేయించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని తెలియజేశారు. డి ఎల్ పి ఓ బి.హెచ్.ఎస్.ఎస్. ఎన్ మూర్తి వెంట మండల ఈఓపిఆర్ అండ్ ఆర్ డి భారతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వర రావు,గ్రామపంచాయతీ, గ్రామ సచివాలయం సిబ్బంది ఉన్నారు.

# మోడీని కలవనున్న వైసీపీ ఎంపీలు ?



**న్యూఢిల్లీ** ప్రధాని నరేంద్ర మోడీని వైసీపీ ఎంపీలు కలుస్తారు అన్నది తాజా వార్త. మామూలుగా చూస్తే ఇది అసలు వార్త కాదు ఎందుకంటే ఆయన దేశానికి ప్రధాని. ఏ ఎంపీ అయినా కలవవచ్చు అది స్వపక్షమా లేక విపక్షమా అన్న తేడా అసలు ఉండదు, అందరికీ ప్రధాని అన్నది రాజ్యాంగం చెబుతోంది. కానీ రాజకీయం బాగా ముదిరిన వర్తమాన కాలంలో ప్రతిపక్ష ఎంపీలు అధికార పక్ష అధినేతను కలుస్తారు అంటే చెప్పుకోవడానికి చాలా మ్యాటర్ ఉంటుంది అని అంటారు.ఇక పొలిటికల్ గాసిప్పులు ఒక రేంజిలో సాగుతాయి. ఇక ఎన్నికలు జరిగి నెలన్నర దాటింది. ఫలితాలు వచ్చి గట్టిగా నెల రోజులు కాలేదు. రాజకీయం అంతా పచ్చిగానే ఉంది. దాంతో పాటు ఎన్డీయే ఏపీలో ఉంది. కేంద్రంలో ఉంది. ఇలా ప్రత్యర్థిగా వైసీపీ ఎదురు నిలిచి ఉంది. ఈ క్రమంలో వైసీపీ ఎంపీలు ప్రధానిని కలుస్తారు అంటే రాజకీయ మసాలా వార్తగానే చాలా మంది చూస్తారు అనడంలో సందేహం లేదు.ఇదిలా ఉంటే వీలైనంత తొందరలోనే వైసీపీ ఎంపీలు అంతా ప్రధాని మోడీని కలుస్తారు అని వినికిడి. ఇందులో రాజ్యసభ ఎంపీలు 11 మంది లోక్ సభ ఎంపీలు 4 ఉంటారని అంటున్నారు. అంటే ఒక బిగ్ నంబర్ తోనే ప్రధాని మోడీని వైసీపీ ఎంపీలు కలవబోతున్నారు అని అంటున్నారు.ఇదిలా ఉంటే వైసీపీలో బిగ్ షాట్ అయిన పెద్దిరెడ్డి కుటుంబం ల్యాండ్ సాండ్ లిక్కర్ స్కాం లో కూరుకుని పోయింది అని అంటున్నారు. వీటి మీద ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టింది అని అంటున్నారు. అవి గట్టిగా చుట్టుకుంటే సమస్యలే అని అంటున్నారు. దీంతో కొందరు ఎంపీలు బీజేపీలోకి వెళ్తే ఎలా ఉంటుంది అని ఆలోచన చేస్తున్నారు అని అంటున్నారు. దీని మీద బెంగళూరు వేదికగా టాక్స్ ఒక స్థాయిలో సాగుతున్నాయని అంటున్నారు.గతంలో టీడీపీ ఇదే విధానం అనుసరించింది. ఆ పార్టీ బిగ్ షాట్స్ అంతా కూడా బీజేపీలో చేరి ఆనాటి వైసీపీ సర్కార్ ఫోకస్ నుంచి తప్పించుకున్నారు. ఇపుడు అదే ఫార్ములాను వైసీపీ అనుసరిస్తుందా అన్నదే చర్చగా ఉంది.బీజేపీకి కూడా ఇటు లోక్ సభతో పాటు అటు రాజ్యసభలో ఎంపీల అవసరం చాలానే ఉంది.దాంతో ఉభయకుశలోపరిగా ఈ విధానం అనుసరిస్తారా అన్న చర్చ సాగుతోంది. వీటి మీద ఒక క్లారిటీ వచ్చేందుకే ప్రధాని మోడీతో వైసీపీ ఎంపీలు కలవబోతున్నారా అన్న చర్చ అయితే సాగుతోంది. అయితే ఎవరెవరు బీజేపీ లోకి వెళ్తారు అన్నది కూడా ఆసక్తికరమైన చర్చగానే ఉంది. అందరూ వెళ్ళరని కొంతమంది కూటమి టార్గెటెడ్ బిగ్ షాట్స్ వెళ్తారని వాళ్ళు అక్కడ ఉంటే వైసీపీకి సేఫ్ జోన్ గా ఒక షెల్టర్ గా ఉంటుందని కూడా చర్చిస్తున్నారు అని అంటున్నారు. ఏది ఏమైనా ఈ భోగట్టాలు అన్నీ వినికిడిగానే ఉన్నాయి. తొందరలోనే వీటి మీద ఫుల్ క్లారిటీ రానుంది అని అంటున్నారు.

# అమరావతిలో పెట్టుబడులు... వారికి చంద్రబాబు ప్రత్యేక వినతి!



**అమరావతి జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతిపై అభివృద్ధిపై సారించింది. తాము గెలిస్తే అమరావతే రాజధానిగా ఉంటుందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక చంద్రబాబు తన రెండో పర్యటనకు రాజధాని అమరావతినే ఎంచుకున్నారు.అమరావతి రాజధాని నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. మొదటి రెండున్నరేళ్లలోనే రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ఇప్పటికే ప్రకటించారు. మొత్తం మూడు దశల్లో రాజధాని నిర్మాణం చేపడతామని.. మొదటి రెండున్నరేళ్లలోనే రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు.అయితే రాజధాని అమరావతికి భారీ ఎత్తున నిధులు అవసరం. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుబడుల సేకరణకు శ్రీకారం చుట్టారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆయన కంకణం కట్టుకున్నారు. ఈ నేపథ్యంలో పెట్టుబడులను ఆహ్వానించే పనిలో ఉన్నారు.కేవలం రాష్ట్రానికి చెందినవారినే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన పారిశ్రామికవేత్తలను కూడా అమరావతిలో పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా కర్ణాటక పారిశ్రామికవేత్తలను పెట్టుబడులను పెట్టాల్సిందిగా ఆహ్వానించారు.చంద్రబాబు రెండు రోజుల పర్యటనకు గానూ తన నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పం వెళ్లిన సంగతి తెలిసిందే. రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించారు. కుప్పం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో బెంగళూరులో హెచ్ఏఎల్ విమానాశ్రయానికి వెళ్లారు.బెంగళూరు నుంచి విజయవాడకు తిరుగు ప్రయాణంలో ఉన్న క్రమంలో చంద్రబాబు బెంగళూరులో పలువురు పారిశ్రామికవేత్తలను కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.బెంగళూరు విమానాశ్రయంలో చంద్రబాబును సెంచరీ గ్రూప్ సంస్థల ఈడీ అశ్విని పై, ఎండీ రవీంద్ర పై తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు వారిని కోరారు. ఈ నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలోగా అమరావతిలో పెట్టుబడుల విషయంపై నిర్ణయం తీసుకుంటామని అశ్విని పై చంద్రబాబుకు తెలిపారు.కాగా ఇప్పటికే సెంచరీ గ్రూప్ వైఎస్సార్ జిల్లాలో తన యూనిట్ ను ఏర్పాటు చేసింది. పలు ఫర్నీచర్ ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తోంది. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి నేపథ్యంలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెడితే ఏపీకి మంచి రోజులు వచ్చినట్టేనని అంటున్నారు.



## సమీక్ష సమావేశంలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**హైదరాబాద్/ఎల్బీనగర్,జూన్ 27 (వార్తప్రభ):** నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు తో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు జిల్లాలోని పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని ప్రధాన సమస్యలు,అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అందించే వివిధ పథకాల గురించి క్షుణ్ణంగా జిల్లాలోని ఎమ్మెల్యేలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయబద్ధంగా పనిచేస్తూ, ప్రజలందరికీ న్యాయం చేయబోయే ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద బాలబాలికలకు గురుకులాలు ఏర్పాటు చేయాలి

**కాకినాడ ,జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ, ఓసి, పేదలకు నూతనంగా ప్రతి నియోజకవర్గాల వారీగా బాల,బాలికలకు, రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ అప్పా, చైర్మన్ డాక్టర్ పిల్లా చంద్రం కోరారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి జిల్లాలకు ఒక నూతన గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసే విధంగా ఆర్డినెన్స్ జారీ చేస్తే, వైఎస్సార్సీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేయడం జరిగిందన్నారు.



తూర్పు ఉమ్మడి జిల్లా పెద్దాపురంలో బాలికలకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం నూతన గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసే విధంగా ఇస్తే ప్రభుత్వ అధికారులు స్థలాన్ని కూడా కేటాయిస్తే ,వైఎస్సార్సీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు రద్దు చేసే వరకు వాళ్ళ ఆత్మల శాంతించలేదని, పేదలు చదువుకోవడానికి మహానుభావుడు నందమూరి తారక రామారావు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత ఆ మహానుభావుడికే దక్కుతుందన్నారు.ఆ మహానుభావుడు స్థాపించిన తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఎంతో మంది పేదలు సంతోషాన్ని కూడా వ్యక్తం చేస్తూ ఉన్నారన్నారు.ప్రతి నియోజకవర్గంలో బాల,బాలికలకు నూతన గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని గత 2018 నుండి ఆల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ అప్పా అనేక ఉద్యమాలు చేయడం జరిగింది. ఉద్యమాలలో భాగంగా ఈరోజు గురుకులాల్లో,సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో,అంగన్వాడీ కేంద్రాలలో ,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం పేద విద్యార్థిని,విద్యార్థులకు లభిస్తుందన్నారు..అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోనే తల్లిదండ్రుల యాజమాన్యాలతో నాణ్యమైన, సమతుల్య ఆహారం స్కూల్ ఆవరణలోనే తయారు చేసి పిల్లలకు అందించేవారని ,ఇప్పుడు కొంతమంది దళారులకు,కాంట్రాక్టులు ఇవ్వడం వలన విద్యార్థిని,విద్యార్థులకు క్వాలిటితో కూడిన భోజనం అందడం లేదని,ప్రభుత్వం ఒక్కసారి పరిశీలించి ప్రభుత్వ పాఠశాలలలోనే తల్లిదండ్రులు యజమాన్యంతో పాఠశాలలలోనే భోజనములు తయారుచేసి అందించాలని ఆయన కోరారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని కలిసిన డా.చప్పిడి



**కాకినాడ ,జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా గాజువాక నియోజకవర్గం నుండి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో శాసన సభ్యులుగా ఎన్నికైన పళ్ళ శ్రీనివాసరావుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డా.చప్పిడి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూటమి కనీవినీ ఎరుగని రీతిలో విజయాన్ని సాధించిందని,ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,నాయకులకు ప్రజలకు ఈ విజయం అంకితమని అన్నారు.అలాగే రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ 95 వేల మెజారిటీతో గెలిచిన పల్లా శ్రీనివాసరావుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించడం అభినందనీయమని ఆయన అధ్యక్షతన పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటూ ముందుకు వెళ్తారని ఆకాంక్షించారు.అలాగే బిసి సామజికవర్గానికి చెందిన వ్యక్తికి పార్టీ బాధ్యతలు అప్పగించడం అనేది చంద్రబాబు గొప్పతనం అని బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని అన్నారు.

## మేధా ప్రవేట్ పాఠశాల పుస్తకాల గది సీజ్: ఎంఇఓ

**రాయదుర్గం,జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బొమ్మనహాళ్ మండలంలోని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి వ్యవహరిస్తున్న మేధా ప్రైవేట్ పాఠశాలపై విద్యార్థి సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలు, బ్యాగులు అమ్ముతుండడంపై ఎంఈఓ లకు సమాచారం అందజేశారు. అక్కడికి చేరుకున్న ఎంఈఓ లు వీరన్న, మల్లికార్జున అక్రమంగా పుస్తకాలు బ్యాగులు విక్రయిస్తున్న రూములను గురువారం సీజ్ చేశారు.

# మందులను ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు

- పలు దుకాణాల్లో దాడులు నిర్వహించిన డ్రగ్ కంట్రోల్ అధికారులు
- పలువురిపై కేసులు నమోదు



**హైదరాబాద్ :జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డ్రగ్ యాక్ట్ ప్రకారం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు మందులు అమ్మకాలు జరుపుతున్న దుకాణాలపై డ్రగ్ కంట్రోల్ అధికారులు గురువారం దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఇంట్రాలెంట్ 200ఎంజీ ట్యాబ్లెట్లను, ఇంట్రోసిడ్ 200 ఎంజీ టాబ్లెట్లను అమ్మాల్సిన ధర కంటే రూ.152.26 ఎక్కువ ధరలకు అమ్మకం జరుపుతున్న వారిపై డ్రగ్స్ కంట్రోలర్ కేసు నమోదు చేశారు. ఇదేతీరులో జగిత్యాలలో ఎలెవెంట్ 2.5 అనే టాబ్లెట్లను రూ. 25.80 కూడ ఎక్కువ ధరలకు అమ్మకాలు జరుపుతుండటంతో ఆతడిపై కేసు నమోదు చేశారు. వీటితోపాటు కిడ్నీల్లో స్టోన్ ఉన్నట్లు, డయాబెటిక్, స్టోన్ బ స్ట్రు, కళాంజలి ఆయిల్‌ను తప్పుడు ప్రకటనలు చేస్తూ అమ్మకాలు చేపడుతున్న వారిపై కేసు నమోదు చేశారు. దాడులు నిర్వహించిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, సిహెచ్ స్వప్న, దాడులు నిర్వహించి కేసు నమోద్దు చేశారు. డ్రగ్స్ ఎక్కువ ధరలకు అమ్మకాలు జరిగినా, ప్రజలకు తప్పుడు ప్రచారంతో మోసపూరిత మందులు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మిషేషన్ డైరెక్టర్ వివి కమలాసన్‌రెడ్డి అన్నారు.

# విద్యార్థులు సాంకేతికతలో పట్టు సాధించాలి



**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు ఏ రంగంలోనైనా సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించినప్పుడే మంచి విజయాలను అందుకుంటారని రైజన్ సాఫ్ట్ టెక్నాలజీ లిమిటెడ్ ఎండీ విష్ణుభోట్ల కృష్ణకాంత్ అన్నారు. కాకరపర్రి భావనారాయణ కళాశాల కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో 'డిజిటల్ మార్కెటింగ్ %-% అవశ్యకత %-% అవకాశాలు' అంశంపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన విష్ణుభోట్ల కృష్ణకాంత్ మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్‌లో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. సాంకేతికతపై పట్టు ఉండి సృజనాత్మకత, విశ్లేషణాత్మక సామర్థ్యాలను కలిగిన వారు అద్భుతమైన అవకాశాలను పొందవచ్చన్నారు. విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. కొత్తగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలన్నారు. కాలానుగుణంగా పోటీ పడటకు ముందుకు సాగాలన్నారు. ప్రస్తుత ప్రపంచం డిజిటల్ మార్కెటింగ్ దిశగా పరుగులు తీస్తుందని వివరించారు. ఆ దిశగా విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను పదును పెట్టి అందులోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు మాట్లాడుతూ నూతన సాంకేతిక విప్లవం అనేక అవకాశాలను అందిస్తుందన్నారు. ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమమంలో విభాగాధిపతి పీ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జూలై ఒకటో తేదీన సామాజిక భద్రత పింఛన్ల పంపిణీకి సిద్దంగా ఉన్నాం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ కు వివరణ



**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జూల్కె ఒకటవ తేదీ నుండి పంపిణీ చేయనున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నగరంలోని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ జి. సృజన మాట్లాడుతూ. జిల్లాలో మొత్తం 2,35,477 మంది పింఛనుదారులకు రూ. 160.53 కోట్ల మొత్తాన్ని అందించనున్నట్లు తెలిపారు. జులై ఒకటో తేదీన ఉదయం 6 గంటల నుండి పెన్షనర్ల ఇంటి వద్దే గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల ద్వారా పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అదేరోజు పూర్తిస్థాయిలో పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే రోజు పింఛన్ల పంపిణీని పూర్తి చేసేలా స్పష్టంగా తెలుపామన్నారు. ఒక్కొక్క ఉద్యోగి 50 గృహాలు చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. అదనంగా ఉద్యోగులు అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వినియోగించాలని అధికారులకు స్పష్టం చేశామన్నారు.మొత్తం నాలుగు రకాల క్యాటగిరీల పింఛనుదారులలో, 11 సబ్ క్యాటగిరీలకు చెందిన పెన్షన్ దారులకు మొత్తం రూ.7000/- అనగా జులై మాసానికి సంబంధించి రూ.4000/- మరియు ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించి నెలకు ?1000 చొప్పున ఏరియర్స్ మొత్తంగా రూ.3000/- పంపిణీ చేయాలని మరియు మిగిలిన క్యాటగిరీలకు ప్రస్తుత ప్రభుత్వం పెంచిన విధంగానే నగదును పంపిణీ చేయాలని ఆదేశించామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

- గురుకులాల్లో స్పెషల్ కోటా ఇవ్వాలి
- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



**హైదరాబాద్ ,జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బి. రాజశేఖర్, కార్యదర్శులు బి. జగదీశ్వర్, గంద్ర నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, ఎం.రమేష్, రామకృష్ణ తదితరులు గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది.. క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని తెలిపారు. రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు తక్కువ జీతాలు ఉండటంతో ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని నేతలు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యను అందిస్తోందని, అయితే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని విజ్ఞప్తి వారు కోరారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్?, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యులర్? జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం తరపున తమవంతు సహకారం అందించాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలని సంఘం నాయకులు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కోరారు. గురుకుల విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక కోటా ద్వారా సీట్లు కేటాయించాలని కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

# లంబాడీతండ గ్రామం లో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం...

**బెల్లంపల్లి జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెల్లంపల్లి మండలంలోని లంబాడీతండ గ్రామంలో గురువారం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు, రూరల్ సిఐ అష్ట లొద్దిన్ అన్నారు.గ్రామాల్లో కొత్తగా ఎవరైనా వస్తే, అనుమానీత, వ్యక్తులు, పాత నేరస్థులు కనబడిన, మత్తు పదార్థాలు అమ్మిన సేవించిన 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు యువత చెడు అలవాట్లకు మత్తు పదార్థాలు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారుసైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దు, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి ,హెల్మెట్ తప్పక ధరించాలి, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.ప్రతి ఒక్కరు సీసీ. కెమెరాలు అమర్చుకోవాలని రూరల్ సి.ఐ అష్జలొద్దిన్ సూచించారు.ఈకార్యక్రమంలో సర్కిల్ ఏస్.ఐ లు నరేష్, రమేష్, ప్రసాద్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## చిట్టినగర్ శ్రీవారి త్రయోదశి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా అన్నదానం



**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిట్టినగర్ లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి త్రయోదశ బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం శ్రీ నగరాల మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానము కళ్యాణమండపములో సుమారు 2 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించబడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (న్యాయవాది), సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, కార్యవర్గ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు, పోతిన బేసి కంటేటేశ్వరుడు,శ్రీమతి తమ్మిన సూర్యకుమారి, పణుకు రమా, ఈది ఎల్లారాజారావు, పోతిన వెంకట ధర్మారావు, పిళ్లా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కీర్తిశేషులు రాపోలు మానికేశ్వరి జయంతి వేడుకలు.



**హైదరాబాద్/ఎల్బీనగర్,జూన్ 27, (వార్తప్రభ):** అఖిల భారత పద్మశాలి సంఘం బాసర సత్రం అధ్యక్షుడు రాపోల్ సుధాకర్ సతీమణి కీర్తిశేషులు రాపోలు మాణికేశ్వరి జయంతి వేడుకలు నగరంలో గల స్పందన పాలది పరమేశ్వరి వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు.గురువారం శ్రీమతి రాపోలు మానికేశ్వరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి,వృద్ధులకు అన్న ప్రసాదం చేశారు. ఈ సందర్భంగా రాపోల్ సుధాకర్ మాట్లాడుతూ.. ఆమె ఆశయాలకు అనుగుణంగా సమ సమాజ స్థాపన కోసం"రాపోలు చారిటబుల్ ట్రస్ట్"పేరుతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయుటకు ఒక ట్రస్ట్ ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఈ ట్రస్టు ద్వారా ముందు ముందు కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.



## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి




**మల్కాజిగిరి జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాచిగూడ కు చెందిన మైనర్ బాలికను అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం, మరియు అఖిలబారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. గత ఆరు రోజుల క్రితం కాచిగూడలో నివసిస్తున్న నిరుపేద రజక వృత్తి దారుల కుటుంబానికి చెందిన మైనర్ బాలిక తండ్రి మరణించి తల్లి మాత్రమేహో ఇండ్లల్లోపనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు కాచిగూడ ప్రాంతంలో నివాస ఉన్నారు. 14 ఏళ్ల మైనర్ బాలిక ను కొంతమంది గంజాయి బ్యాచ్ మాయ మాటలు చెప్పి నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక నగర్ ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. ఈగ్యాంగు లో ఉన్న వ్యక్తులు కొంతమంది ఇటీవల గంజాయికి అలవాటు పడ్డ వ్యక్తులుగా తెలిసింది. మైనర్ బాలిక ను అత్యాచార చేసిన ఈ దుండగులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోహో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళఆశయ్య, రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్,హో హైదరాబాద్ గ్రేటర్ సెంట్రల్ సిటీ ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం వినోద, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి , జ్యోతి ఉపేందర్, జిల్లా అధ్యక్షులు సుభద్రమ్మ,గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ వెంకట్ స్వామి,మరియాల గోపాల్,జిల్లా కమిటీ సభ్యులు రమేష్, వెంకన్న, శంకరయ్య, కుమారస్వామి,లక్ష్మి, రాజు, ఐద్వా జిల్లా నాయకులు మంగ, సపియ సుల్తానా, నాగమణి,రాజలక్ష్మి తదిరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రై స్కూటర్ పంపిణీ చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే

- పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు.

**హైదరాబాద్/ఎల్బీనగర్,జూన్ 27 (వార్తప్రభ):**నాగర్ కర్నూల్ జిల్లా కార్యాలయంలో వికలాంగులకు ట్రై స్కూటర్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి తో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వికలాంగులు పాల్గొన్నారు.



# ఉంగుటూరు మండల పార్టీ టీడీపీ మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ మృతి బాధాకరం

● బాపులపాడు మండల టి.డి.పి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు



**హనుమాన్ జంక్షన్,జూన్ 27 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ మృతికి బాపులపాడు మండల పార్టీ నాయకులు పలువురు సంతాపం తెలిపారు. శిర్డీ నుండి గన్నవరం వస్తున్న రమ్యకృష్ణ రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వ దమణకాండను రమ్యకృష్ణ ధైర్యంగా ఎదుర్కొన్నారని, వైసీపీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులతో రమ్యకృష్ణ కొన్ని రోజుల పాటు అజ్ఞాతంలో ఉన్నారన్న విషయాన్ని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. రమ్యకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు యార్లగడ్డ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రమ్యకృష్ణ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర సాగు నీటి సంఘల సమైక్య అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణ, రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర రైతు కార్యనిర్వాహణ కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు వేగిరెడ్డి పాపారావు, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గండేపూడి నితీష్ కుమార్ ,జిల్లా తెలుగు యువత కార్యదర్శి మండాది రవీంద్ర ,బాపులపాడు గ్రామ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, రంగన్నగూడెం గ్రామ అధ్యక్షులు మొవ్వ వేణుగోపాల్ , చిలీ ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మూడు రోజులు నిరంతర వైద్య విద్య బోధనా సదస్సు



**తిరుపతి,జూన్ 27 (వార్తాప్రభ) :** శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల నందు వైద్య అధ్యాపకులకు భారత వైద్య విధాన మండలి యొక్క నూతన అధ్యాయన విధానాలకు సబంధించి బోధనా సదస్సు మంగళవారం నుండి మూడు రోజులపాటు నిర్వహించారు. చివరి రోజు అయిన గురువారం ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్, డాక్టర్.పి.ఏ చంద్రశేఖరన్ మాట్లాడుతూ నూతన బోధనా విధానాలు, వైద్య విద్యార్థులకు నిర్వహించే పరీక్షల్లోని పలు అంశాల పై వైద్య అధ్యాపకుల సిబ్బంది కి శిక్షణ ఇవ్వడం మరియు చర్చించడం జరిగిందన్నారు.భారత వైద్య మండలి , డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం మరియు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు వైద్య అధ్యాపకులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మెరుగైన వైద్యం, వైద్య విద్యను, అందించవచ్చునని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు ఇక నిరంతరం ఎస్ వి వైద్య కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఇందులో సుమారు 40 మంది వివిధ విభాగాలకు సంబంధించిన వైద్య అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తమిళనాడు నుంచి వచ్చిన సీ.ఎం.సీ. వైద్య కళాశాల పరిశీలకులు డాక్టర్ సతీష్ కుమార్, విచ్చేశారు. వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సపాల్ డా"సునీత (అకాడమిక్ ) మరియు మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ నోడల్ అధికారి డా"కిరీటి, సహాయ అధికారులైన డా"ప్రతిభా స్రవంతి, డా"ఉమా దేవి,మరియు డాక్టర్ ఫాహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నంది అవార్డుకు ఎంపికైన డాక్టర్ కొల్లూరి చిన్నా



**పెడన,జూన్ 27 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా)కు అవార్డుల పరంపర కొనసాగుతుంది. ఆయనకు మరొక అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాదుకు చెందిన ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ వారు డా. కొల్లూరి చిన్నాను నంది అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును ఈనెల 30న హైదరాబాద్ త్యాగరాజ గాన సభ ఫంక్షన్ హాల్ నందు జరుగు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో నంది అవార్డును అందుకోనున్నారు డా. కొల్లూరి చిన్నా. గత నలభై రెండు సంవత్సరాలుగా పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో నిర్వహించిన అనేక ప్రజాసేవ కార్యక్రమాలను గుర్తించిన ఆల్ ఇండియా నాని సేవాదళ్ చైర్మన్ ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ అవార్డుల కమిటీ చైర్మన్ డా. ఆకుమళ్ళ నాని సిఫారసు మేరకు నిర్వాహకులు డా. కొల్లూరి చిన్నాను నంది అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి సేవాదళ్ వాసవి క్లబ్ తదితర స్వచ్ఛంద సేవా ప్రతినిధులతో పాటు పట్టణ పుర ప్రముఖులు పలువురు డా. కొల్లూరి చిన్నాను అభినందించారు

# చీరాల ఏం.ఎల్. ఏ.గా ఘన విజయం సాధించిన ఏం.ఏం. కొండయ్య కు ఘన సత్కారం

● సన్మానించిన బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు హరిబాబు యాదవ్ బృందం



**హైదరాబాద్,జూన్ 27 (వార్తాప్రభ) :** చీరాల నియోజవర్గం ఎమ్మెల్యే గా ఏం ఏం. కొండయ్య యాదవ్ ఘన విజయం సాధించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు హరిబాబు యాదవ్ నేతృత్వం లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డప్పు కొట్టు హరిబాబు యాదవ్ మాట్లాడుతూ వివిధ రంగాలలో అత్యున్నతంగా ఎదిగిన ఏం.ఏం. కొండయ్య అత్యధిక మెజారిటీతో చీరాల గెలుపొందినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని, చీరాల ప్రజలకు ఎమ్మెల్యేగా అద్భుత విజయం సాధించిన వీరు అండగా నిలుస్తారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ ఐక్య వేదిక చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్, బిల్డర్ ప్రసాద్ యాదవ్, సురేష్ యాదవ్ గోపి యాదవ్ బిల్డర్ శివ నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏ సమస్య ఉన్నా తమకు తెలియజేయాలని, ఆ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని చెప్పడం జరిగింది.

# డయేరియా ప్రబలకుండా జాగ్రత్తలు వహిస్తున్నాం..

● అవనిగడ్డ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక పరిశీలన చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.





**అవనిగడ్డ,జూన్ 27 (వార్తాప్రభ) :** ఒక్క డయేరియా కేసు కూడా అవనిగడ్డ నియోజకవర్గంలో నమోదు కాకూడదనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం అవనిగడ్డలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆకస్మిక సందర్శన నిర్వహించారు. వైద్యులతో కలిసి ఏరియా ఆసుపత్రిలో జనరల్ ఇన్ పెషేంట్ పురుషుల, మహిళల వార్డులు, జనరల్ ఓపీ వార్డులు పరిశీలించారు. ప్రసూతి వార్డులో గర్భిణీలు, బాలింతలను పరామర్శించారు. డయాలసిస్ కేంద్రంలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సేవల విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న చికిత్స గురించి వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రి అభివృద్ధి, మరమ్మత్తుల గురించి త్వరలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా వైపు కొన్ని ప్రాంతాల్లో డయేరియా ప్రబలిన నేపథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలో డయేరియాకు దారి తీసే ఏ ఒక్క అవకాశం ఇవ్వకుండా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే నియోజకవర్గంలో సమస్యాత్మకంగా ఉన్న తాగునీటి పథకాలను పరిశీలించి వాటి మరమ్మత్తులకు తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించటంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఒక్క డయేరియా కేసు వచ్చినా వెంటనే అధికారులు స్పందించి కేసు నమోదైన గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా సూచనలు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతి గ్రామంలో అధికార యంత్రాంగం తాగునీటి పరీక్షలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని బుద్ధప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెట్ డాక్టర్ జయకుమార్, వైద్యులు డాక్టర్ సురేంద్రనాథ్, డాక్టర్ శైలేంద్ర, డాక్టర్ అశోక్, డాక్టర్ లలిత, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**జి.కొండూరు,జూన్ 27 (వార్తాప్రభ) :** ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని వెలగలేరు గ్రామ శివారు విజయవాడ–విస్సన్నపేట ఆర్ అండ్ బి రహదారిపై గురువారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ రూరల్ మండల పరిధిలోని కొత్తూరు తాడేపల్లికి చెందిన వేటగిరి రాంబాబు(40) తన అల్లుడు చందుతో కలిసి ద్విచక్ర వాహనంపై జి.కొండూరు మండల పరిధిలోని వెలగలేరు వైపు నుంచి విజయవాడ వైపు గురువారం ఉదయం 10 గంటల సమయంలో వెళ్తున్నారు. అదే సమయంలో గుంటూరు జిల్లా, తాడేపల్లి మండల పరిధిలోని ఉండవల్లి గ్రామానికి చెందిన నాగ ఉదయ్ కుమార్ తన బైకుపై విజయవాడ వైపు నుంచి వెలగలేరు వైపు వస్తున్నాడు.ఈ క్రమం లో రెండు ద్విచక్ర వాహనాలు వెలగలేరు గ్రామ శివారులోకి రాగానే ఎదురెదురు గా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో వేటగిరి రాంబాబుకి తీవ్ర గాయాలు కాగా అతని అల్లుడు చందుకి మరో బైకుపై ఉన్న నాగ ఉదయ్ కుమార్ కి స్వల్ప గాయాల య్యాయి.ముగ్గురు క్షతగాత్రులను 108 అంబులెన్స్లో విజయవాడ తరలిస్తుండ గా రాంబాబు మార్గ మధ్యలోనే మృతి చెందాడు.మృతుడు రాంబాబుకి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. జి. కొండూరు ఎస్సై ఎస్ఐ షబ్బీర్ అహ్మద్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఈ నెల 29 న పవిత్ర డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా

**మచిలీపట్నం,జూన్ 27 (వార్తాప్రభ) :** జిల్లా ఉపాధి కల్పన శాఖ మరియు స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జూన్ 29వ తేదిన శనివారం 9:30 గంటల నుండి మచిలీపట్నంలోని పవిత్ర డిగ్రీ కాలేజ్ నందు మేగా జాబ్ మేళా నిర్వహించనున్నారు అని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి.విక్టర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేగా జాబ్ మేళాలో హెటిరో లాబ్స్ పేటియమ్ అరభిందో యలమంచిలి ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎన్ సి ఎల్ ఇండస్ట్రీస్ యాక్ట్ ఫైబర్ నెట్,అపోలో కాస – కియా మోటార్స్ ధ్రువంత్ సొల్యూషన్స్ మాత్రే హెచ్ ఆర్ ఇండియా డామినీర్ ఇంటీరియర్స్ ఎల్ట్రానిక్స్,ఎన్ ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లార్సెన్ & టబ్రో లిమిటెడ్ ఎల్ & ఆర్,ఏజోన్ సెక్యూరిటీ సోల్యూషన్స్ బి.జెడ్ ఫైనెన్సర్వ్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర కంపెనీల్లో పలు పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు. కావున జిల్లాలోని పదవ తరగతి ఐటిఐ డిప్లమా మరియు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగుల పూర్తి బయోడేటా ధృవ పత్రాలు జిరాక్స్ కాపీలు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జీతభత్యం 14 వేల నుండి 25వేల వరకు వేతనం లభిస్తుందని తెలియపరిచారు.ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్ సైట్ లో వివరములు నమోదు చేసుకోగలరు.ఇతర వివరములకు 949465108 8142416211నెంబర్ సంప్రదించవచ్చని తెలిపారు.

# జూనియర్ ఇంటర్ బెటర్మెంట్ పరీక్షల్లో శ్రీ రాజ ఎస్ వి ఆర్ జి ఎన్ ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థుల విద్యార్థుల ప్రతిభ

**మైలవరం,జూన్ 27 (వార్తాప్రభ) :** జూనియర్ ఇంటర్మీడియట్ బెటర్మెంట్ పరీక్షలలో స్థానిక శ్రీ రాజా ఎస్ వి ఆర్ జి నరసిం హారావు జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎస్వీఎన్ నివృత్తరావు బుధవారం ప్రకటనలో తెలియజేశారు.బుధవారం వెలువడిన జూనియర్ ఇంటర్ బెటర్మెంట్ పరీక్షా ఫలితాలలో కళాశాల కు చెందిన జోరిగే వెంకట మహేష్ ఎంపీసీలో 470 మార్కులకు గాను 465 మార్కులు, గంపలగూడెం మండలం వినగడప గ్రామానికి చెందిన విద్యార్థి బి ఉమా మహేశ్వర నాయక్ ఎంపీసీలో 470 మార్కులకు గాను 446 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. విద్యార్థులను కరస్పాండెంట్ తో పాటు ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం,తోటి విద్యార్థులు అభినందించారు.

# సీజన్ మొదలయ్యింది..!

● సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-డా.ప్రసన్న లక్ష్మీ




**జి.కొండూరు,జూన్ 27 (వార్తాప్రభ) :** సీజనల్ ఫీవర్స్ మొదలయ్యాయి.గత కొన్ని రోజులుగా వర్షాలు కురవడంతో గ్రామాలలో ఖాళీ గా ఉన్న లోతట్టు ప్రాంతాల్లో (స్థలాల్లో) నీటి నిల్వలుపై డ్రైనేజీ లలో నిల్వ ఉన్న మురుగునీటి లో దోమల ఉ ధృతి పెరిగిపోయింది.గ్రామ పంచాయతీల పరిధిలో ఏ ఒక్క గ్రామంలో కూడా దోమల నివారణ మందు (ఎబెట్) పిచికారి చేయలేదు.దీంతో డ్రైనేజీలు, నీటి కుంటల్లో దోమలార్వా విపరీతంగా పెరిగింది.సీజన్ మొదలవగానే ఒక్కసారి గా దోమ లార్వా ప్రాణం పోసుకుంది. రెండేళ్లుగా వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఎబెట్ సరఫరా చేయడంలేదనీ, అందుకే ఎబెట్ పిచికారి చేయించలేకపోయామని గ్రామ పంచాయితీ కార్యదర్శులే చెబుతున్నారు.ఎబెట్ సరఫరా చేయకపోవడానికి గల కారణాలు వైద్య ఆరోగ్య శాఖ అధికారులనుంచి సమాధానం లేదు.ముందుజాగ్రత్త చర్య లు తీసుకోకపోవడం వల్లే గ్రామాలలో సీజనల్ వ్యాధులు పెరిగిపోతున్నాయ ని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-డా.ప్రసన్న లక్ష్మీ**

సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా.ప్రసన్న లక్ష్మీ పేర్కొన్నారు.ప్రస్తుతం జిల్లా అంతట వర్షాల ప్రభావంతో నీటి నిల్వలు ఏర్పడి దోతులు పెరిగే అవకాశం ఉండనీ, తద్వార మలేరియ, చికెన్ గునియా,డెంగ్యూ వంటి వ్యాధు లు వ్యాప్తిచెందే పరిస్థితులు తలెత్తవచ్చు న్నారు.ఆరోగ్య శాఖ, గ్రామపంచాయతీ సంయుక్తాఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టాల్సి ఉందన్నారు. జి.కొండూరు మండలంలో సీజనల్ వ్యాధుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. రాబోయే వర్షాలు తుఫానుల దృష్ట్యా గ్రామాలలో అక్కడక్కడా ఏర్పడే నీటి నిల్వలు, మురికి నీటి నిల్వలు పై 10 లీటర్ల నీటికి 5 మిల్లీలీటర్ల ఎబెట్ పిచికారి చేస్తే దోమ లార్వా నశించిపోతుందని అన్నారు. సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు ముందు జాగ్రత్త చర్యలు అవసరమన్నా రు.గ్రామాలలోని అన్ని మంచినీటి వనరులు ను ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరచా తెలియజేశారు.మురికి ప్రదేశాలలో పెంట కుప్పలపై బ్లీచింగ్ మరియు సున్నము 1:8 గా కలిపి చల్లించాలని తెలిపారు.అన్ని డ్రైనేజిలలో సిల్ట్ తొలగించి మురుగునీరు పారుదర చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా నిల్వ మాంసము,కుళ్ళిన చేపలు అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాల ని వెల్లడించారు.అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది వద్ద అత్యవసర మందులు అందుబాటులో ఉంచామ న్నారు.ఏ గ్రామంలోనైనా వ్యాధులు ప్రబలుతున్నట్లయితే వెండినే సంబంధిత ఆరోగ్య నిబ్బందికి,పిహెచ్ సీ వైద్య అధికారికి తెలియజేసి వైద్య సహాయము అందించేందుకు సహకరిం చవలసిందిగా డాక్టర్ ప్రసన్న రాణి కోరారు.

# ఈ 5 కారణాల వల్లే కిడ్నీ సమస్యలొస్తాయి..






వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు





నేడు కిడ్నీ సమస్యలు పెరిగిపోతున్నాయి. వీటిని ముందు నుంచే రాకుండా చూసుకోవాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. ప్రజెంట్ ఇండియాలో కిడ్నీ సమస్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. షుగర్, బీపి, అధికబరువు, ఒత్తిడి కారణంగా ఈ సమస్యలొస్తున్నాయి. మనం తెలియకుండా చేసే కొన్ని తప్పులు కూడా కిడ్నీ సమస్యలకి కారణవవుతున్నాయి.

**ఉప్పు..** సాధారణంగా కిడ్నీ సమస్యలకి ఎక్కువగా పంచదార, ఉప్పు తీసుకోవడం కారణమే. వీటితో పాటు సరిలేని లైఫ్‌స్టైల్, ఒత్తిడి, ధూమపానం, దీనికి కారణాలు. వీటినే 5 %ా% లు అంటారు.. అంటే సాల్ట్, షుగర్, సెడెంటరీ లైఫ్‌స్టైల్, స్ట్రెస్, స్మోకింగ్ ఈ 5 కారణాల వల్లే కిడ్నీ సమస్యలొస్తున్నాయి. వీటన్నింటిని తగ్గించుకోవాలి. ముఖ్యంగా ఉప్పు వాడకాన్ని తగ్గించుకోవాలి.

**డయాబెటీస్..** షుగర్ ఉన్నప్పుడు మిగతా సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ, చాలా మంది దానిని పెద్దగా పట్టించుకోరు. ఇంటి చిట్కాలు ఫాలో అవుతారు. కానీ, షుగర్ పెరగడం కూడా కిడ్నీ సమస్యలకి కారణమవుతుంది. సరిలేని లైఫ్‌స్టైల్ అనేది అధికబరువు, కిడ్నీసమస్యలకి కారణమవుతుంది. దీనిని దూరం చేసుకోవాలి రోజూ మంచి ఫుడ్ తీసుకోవడంతో పాటు అరగంటైనా వాకింగ్ చేయాలి.

**స్ట్రెస్..** ప్రజెంట్ చాలా సమస్యలకి ఒత్తిడే ప్రధాన కారణం. దీని కారణంగా అనేక ఆరోగ్య సమస్యలొస్తాయి. ఒత్తిడి, నిద్రలేకపోవడం కిడ్నీ సమస్యలకి కారణమవుతుంది. దీంతో పాటు ధూమపానం కూడా అంతే.. దీని వల్ల చాలా సమస్యలు వస్తాయి. కాబట్టి, ఈ రెండింటిని కంట్రోల్ చేసుకోవాలి.

**పెయిన్ కిల్లర్స్..** అదే విధంగా, మనకి ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెళ్ళి డాక్టర్ సలహా లేకుండానే మెడికల్ షాపులో పెయిన్ కిల్లర్స్ వేసుకోవడం అలవాటుగా మారింది. ఇవి కూడా కిడ్నీ సమస్యలకి ముఖ్య కారణం. కాబట్టి, కచ్చితంగా డాక్టర్ సలహా తీసుకుని వారి సూచనల ప్రకారమే ట్యాబ్లెట్స్ వాడాలి. ఎక్స్‌పైరీ అయిన ట్యాబ్లెట్స్ వాడకపోవడమే మంచిది.



# బొప్పాయి పాలతో ఈ సమస్యలన్నింటికీ చెక్..



ఈ మధ్యకాలంలో డెయిరీ ప్రోడక్ట్స్ బదులు ప్లాంట్ బేస్డ్ మిల్క్ గురించి బాగా వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలోనే బొప్పాయి పాలు తీసుకోవడ వల్ల ఎలాంటి లాభాలున్నాయో తెలుసుకోండి. బొప్పాయి పాలు.. చాలా ప్రాంతాల్లో వీటిని తీసుకోకూడదని అంటారు. కానీ, పచ్చి బొప్పాయిని విదేశాల్లో సలాడ్‌గా తీసుకుంటారు. ఇవి అక్కడ చాలా ఫేమస్ కూడా. మన దగ్గర కూడా పచ్చి బొప్పాయితో కొన్ని రెసిపీస్ చేస్తారు. వీటిలోని పోషకాలు శరీరానికి చాలా మంచిది. అయితే, గర్భిణీలు తీసుకోకపోవడమే మంచిది. తీసుకునే ముందు డాక్టర్సలహా తీసుకోవడం మంచిది.

**పచ్చి బొప్పాయి పాలు..** పచ్చి బొప్పాయి నుంచి వచ్చే పాలని రబ్బర్ పాలు అంటారు. వీటిని ప్రోటీయోలైటిక్ ఎంజైమ్ పపైన్ అంటారు. ఔషధ గుణాలు కలిగిన ఈ పాలు మంట, జీర్ణక్రియ వంటి సమస్యల్ని దూరం చేస్తాయి.

ఎలా చేస్తారు.. ఈ పాలను తీసేందుకు ముందుగా వాటిని పొడవుగా కోసి అల్యూమినీయం ట్రేతో పాలను సేకరిస్తారు. వీటిని ప్రాసెస్ చేశాకే తీసుకోవాలి. ఈ పాలు ఎన్నో ట్రీట్‌మెంట్స్‌కి కూడా వాడతారు.

**పోషకాలు..** బొప్పాయిలానే.. ఈ పాలలోనూ ఎన్నో పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా విటమిన్ సి ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచుతుంది. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. విటమిన్ ఎ దృష్టి సమస్యల్ని దూరం చేస్తుంది. వీటితో పాటు విటమిన్ ఎ, సి, విటమిన్ ఇ, ఫొలేట్, పొటాషియం, డైటరీ ఫైబర్ కూడా ఉన్నాయి. డైటరీ ఫైబర్ అనేది జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పొటాషియం శరీరంలోని ద్రవాలని బ్యాలెన్స్ చేస్తుంది.

**తీసుకునే ముందు..** కొంతమందికి బొప్పాయి పడదు. అలాంటి వారు. ఈ పాలను తీసుకునే ముందు డాక్టర్ తీసుకోవడం మంచిది. ఎందుకంటే అలర్జీ సమస్యలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఏ ఫుడ్ అయినా కూడా డాక్టర్ సలహాతోనే తీసుకోవాలి. ఎందుకంటే అందరికీ అన్నీ ఫుడ్స్ సెట్ అవుతాయని చెప్పలేం. అదే విధంగా, తక్కువగా తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే ఔషధం కూడా విషంలా మారుతుందని గుర్తుపెట్టుకోండి.

# గుడివాడలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళుతున్నాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- ఓల్డ్ కంకిపాడు రోడ్డులో డ్రైనేజీ సిల్ట్ తొలగింపు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము..
- ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా.. అభివృద్ధి పనులు చేయాలని అధికారులకు సూచనలు..
- ఎమ్మెల్యే రాముకు స్థానికులు ధన్యవాదాలు తెలుపుతూ.. నోట్ పుస్తకాలు అందజేసి అభినందనలు..





**గుడివాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** గుడివాడ -కంకిపాడు రోడ్డులో రూ.7.88 లక్షల నిధులతో చేయనున్న డ్రైనేజీ సిల్ట్ తొలగింపు పనులను.. గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా 19, 20, 23, 24 వార్డుల పరిధిలో జరిగే సిల్ట్ తొలగింపు పనుల వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. సాధ్యమైనంతవరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా.. అభివృద్ధి పనులు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీలో సిల్ట్ తొలగించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న.. ఎమ్మెల్యే రాముకు స్థానికులు ధన్యవాదాలు తెలుపుతూ.. నోట్ పుస్తకాలు అందజేసి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి పనులు ముందుకు వెళ్లడంలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గడిచిన ఐదేళ్లుగా గుడివాడను మురికి కూపంలా తయారు చేశారని.. పట్టణం లోని ప్రధాన డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనులకు అనుమతులు వచ్చాయని ఎమ్మెల్యే రాము తెలియచేశారు. ప్రస్తుత వర్షాకాలంలో మొదటి ప్రాధాన్యతగా పట్టణంలోని మురుగు డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనులు.. మరియు పంట కాలువలు, మురుగు నీటి డ్రైన్లలో పూడిక తీత పనులకు అనుమతులు వచ్చాయని ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రామరాజు, గుడివాడ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు దారం నరసింహారావు, మాజీ కౌన్సిలర్లు నెర్సు చింతయ్య, వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణారావు, టిడిపి నాయకులు అల్లాడ శ్రీనివాస్, ముళ్లపూడి రమేష్ చౌదరి, పంచుమర్తి శ్రీనివాస్, సూరిబాబు, యార్లగడ్డ సుధారాణి, పోలాసి ఉమా, మజ్జాడ నాగరాజు, రామిదేని వేణుబాబు, కొడాలి రాజా, డేవిడ్, రెడ్డి అప్పారావు మరియు స్థానిక పెద్దలు దండమూడి సీతారామస్వామి, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, బిజెపి నాయకులు సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), అంగడాల సతీష్, మున్సిపల్ డి ఈ ప్రవీణ్, మున్సిపల్ అధికారులు మరియు ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెనిగండ్ల రాము విజయోత్సవంలో భాగంగా.. గుత్తా చంటి నేతృత్వంలో పలు సేవా కార్యక్రమాలు





**గుడివాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** నియోజకవర్గం రూరల్ మండల పరిధిలోని బొమ్ములూరు గ్రామంలో వెనిగండ్ల రాము అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా.. విజయోత్సవంలో భాగంగా తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) ఆయన వంతుగా 10 మొక్కలు నాటే కార్యక్రమం చేయటం జరిగింది. స్కూల్ విద్యార్థులకి పుస్తకాలు పంపిణీ చేసి తర్వాత బొమ్ములూరు గ్రామ ప్రజలు గుత్తా చంటి గారిని సన్మానించడం జరిగింది. అలాగే అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గుత్తా చంటి మాట్లాడుతూ వెనిగండ్ల రాము విజయోత్సవంలో భాగంగా మొక్కల నాటే కార్యక్రమం గానీ, పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ లేదా సేవా కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది అని ప్రతి తెలుగుదేశం కార్యకర్తలు రాము అభిమానులు ఇలా చేస్తే బాగుంటుందని ఆయన చెప్పారు.

# శ్రీసిటీలో పరిశ్రమల ఉద్యోగుల భవిష్యనిధి.. భీమా సేవలపై అవగాహనా సదస్సు



**తిరుపతి,జూన్ 27 (వార్తాప్రభ) :** ఉద్యోగుల భవిష్య నిధిసంస్థ , ఉద్యోగుల రాష్ట్ర భీమా పథకం సంయుక్త ఆధ్వర్యంలో 'నిధి ఆప్కే నికత్ 2.0' పేరిట శ్రీసిటీ వాణిజ్య కేంద్రంలో గురువారం ఉద్యోగుల భవిష్యనిధి, భీమా సేవలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈపీఎఫ్ఓ తిరుపతి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ప్రేమలాల్, ఈఎస్ఐసి తిరుపతి బ్రాంచి మేనేజర్ శ్రీమతి సి.నాగమణి సదస్సులో పాల్గొని పై అంశాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వివిధ కంపెనీలకు చెందిన సుమారు 100 మంది మానవ వనరుల ప్రతినిధులు హాజరయ్యారు. చర్చల సందర్భంగా, అధికారులు ఈపీఎఫ్ఓ పరంగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ చర్యల సమగ్ర సమాచారాన్ని అందించారు. ఈ-నామినేషన్, యుఏఎన్ యాక్టివేషన్, కెవైసి అప్‌డేటింగ్, బ్యాంక్ ఆధార్ సీడింగ్, ఆన్‌లైన్ ఈసీఆర్ ఫైలింగ్, ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకం, ఉద్యోగుల పెన్షన్ పథకాలకు సంబంధించి ఉద్యోగులు లేవనెత్తిన అనేక ప్రశ్నలకు సమాధానాల రూపంలో వారి సందేహాలను నివృత్తి చేశారు. పై పథకాల పలు ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమం నిర్వహణ పట్ల శ్రీసిటీ హెచ్ఆర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వి.శివకుమార్ రెడ్డి ఈపిఎఫ్ఓ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జ్ఞానాన్ని పెంపొందించడానికి, పరస్పర సమాచార మార్పిడికి ఇది ఒక అద్భుతమైన వేదికగా ఆయన పేర్కొన్నారు. పై అంశాలకు సంబంధించి ఎంప్లాయర్, ఉద్యోగి ఫిర్యాదులను పరిష్కరించడానికి శ్రీసిటీలో ఒక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈపీఎఫ్ఓ, ఈఎస్ఐసి సేవల పట్ల మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ సదస్సు ఎంతో ఉపయోగకరంగా ఉందంటూ కార్యక్రమంలో పాల్గొన్న హెచ్ఆర్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. భవిష్యనిధి, ఉద్యోగుల బీమా పథకాలను సులువుగా అమలు చేసేందుకు, వాటిలో తలెత్తే సమస్యలను పరిష్కరించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులు చక్కగా వివరించారన్నారు.

# పవన్ కల్యాణ్ వద్దన్న కథతో స్టార్ హీరో ఇండస్ట్రీ హిట్



వార్తాప్రభ సినిమా..

కొణిదెల పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఐదు శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సినిమాల్లోకి ప్రవేశించిన మొదట్లో చేసినవన్నీ ప్రేమ కథా చిత్రాలే ఉండేవి. ఒకరకంగా లవ్ స్టోరీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అని చెప్పొచ్చు. గోకులంలో సీత, సుస్వాగతం, తొలిప్రేమ, తమ్ముడు, బద్రి, ఖుషిలాంటివన్నీ ప్రేమ కథలే. యూత్ లో విపరీతమైన ఫాలోయింగ్ ఉండేది. అంతగా పవన్ కల్యాణ్ హవా నడిచింది. ఇటువంటి సమయంలోనే ఒక ప్రేమ కథ పవన్ కల్యాణ్ దగ్గరకు వచ్చింది. కానీ అతను చేయననడంతో మరో హీరో చేసి ఇండస్ట్రీ హిట్ కొట్టాడు. ఖుషీ.. సంచలన విజయం ఆ సినిమా ఏదంటే నువ్వే కావాలి. తరుణ్, రిచా హీరో హీరోయిన్లుగా వచ్చిన ఆ సినిమా అప్పట్లో పెద్ద సంచలనాన్ని నమోదు చేసింది. వాస్తవానికి ఈ కథ ముందుగా పవన్ కల్యాణ్ దగ్గరకే వెళ్లింది. ఎస్‌జే సూర్య దర్శకత్వంలో అమీషాపటేల్ హీరోయిన్ గా రెండు షెడ్యూల్స్ పూర్తిచేసుకుంది. తర్వాత ఈ సినిమా ఆగిపోయింది. కొద్దిరోజులు గడిచిన తర్వాత పట్టాలెక్కించాలని చూశారుకానీ పవన్ వద్దనడంతో అది అలాగే ఉండిపోయింది. తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో ఖుషీ విడుదలై సంచలన విజయాన్ని సాధించింది. అయితే ఆ ఆగిపోయిన సినిమా కథనే దర్శకుడు విజయ్ భాస్కర్ నువ్వేకావాలిగా తెరకెక్కించారు. రామోజీరావు, రవికిషోర్ నిర్మించారు మయూరి, స్రవంతి బ్యానర్లు సంయుక్తంగా నిర్మించాయి. రామోజీరావు, స్రవంతి రవికిషోర్ నిర్మాతలుగా వ్యవహరించారు. విజయ్ భాస్కర్, త్రివిక్రమ్ కాంబినేషన్ లో స్వయంవరం తర్వాత వచ్చిన రెండో సినిమా నువ్వే కావాలి. రూ.1.2 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకొని రూ.36 కోట్లు వసూలు చేసింది. కొన్ని ప్రాంతాల్లోని థియేటర్లలో 300 రోజులకు పైగా ఆడింది. ఈ సినిమాతో తరుణ్ స్టార్ హీరోగా మారిపోయారు. నువ్వేకావాలి, ప్రియమైన నీకు, నువ్వులేక నేనులేను, నీ మనసు నాకు తెలుసు లాంటి సినిమాలన్నీ విడుదలై ఘనవిజయాన్ని నమోదు చేశాయి.

# అలీ షాకింగ్ కామెంట్స్..ఎన్నికలు పెడితే ఆయనే సీఎం



నటుడు అలీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. హీరో, కమెడియన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్, యాంకర్‌గా చేస్తూ బిజీగా మారారు. ఇండస్ట్రీలో అలీకి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక అలీ రాజకీయాల్లోకి సైతం ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. 2019 ఎన్నికల్లోనే వైసీపీలో చేరిన అలీ..పార్టీ అభ్యర్థుల తరుపున ఎన్నికల ప్రచారం కూడా నిర్వహించారు. వైసీపీ అధికారంలోకి రావడంతో అలీకి ఎమ్మెల్సీ లేదా రాజ్యసభ పదవులు ఇస్తారనే ప్రచారం జరిగింది. అయితే ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుడు పదవితో అలీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆయన వైసీపీ నుంచి ఎమ్మెల్యే లేదా ఎంపీగా పోటీ చేయడం ఖాయంగా అనుకున్నారంతా. నంద్యాల, గుంటూరు పార్లమెంట్ స్థానాలకు అలీ పేరును పరిశీలిస్తున్నట్టుగా వార్తలు వచ్చాయి. కానీ అలీకి వచ్చే ఎన్నికల్లో ఎక్కడా కూడా సీటు దక్కని పరిస్థితి. దీంతో అలీ ఇటీవల జరిగిన ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఇక దర్శకుడు పూరి జగన్నాథ్ , అలీ బంధం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పూరి జగన్నాథ్ తన ప్రతి సినిమాలో అలీకి అవకాశం ఇచ్చారు. అవకాశం లేకున్నా అలీకి మాత్రం ప్రత్యేకంగా చిన్న పాత్రయినా ఉంటుంది. ఆ పాత్రలు అలీకి కూడా ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టాయి. పూరి జగన్నాథ్ ఆస్తులన్నీ సందర్భంలో అలీ ఆయనకు అండగా నిలిచారు. తాను సంతోషంగా ఉంటే ఒక బొకే.. బాధలో ఉన్నప్పుడు ఒక పెగ్ మందు మాత్రం పోసి వెళ్తాడని పూరీ చెబుతారు. తాజాగా పూరి జగన్నాథ్‌పై అలీ మరోసారి తన ప్రేమను బయటపెట్టారు. అల్లు శిరీష్ నటించిన బడ్డీ సినిమా ఈవెంట్‌కు పూరి జగన్నాథ్‌తో పాటు, అలీ సైతం హాజరయ్యారు. ఈ సమయంలో అలీ చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. అలీ.. మాట్లాడుతూ థాయ్‌లాండ్ ఓ రాజ్యం కాబట్టి సరిపోయింది కానీ , అక్కడ ఎన్నికలు పెడితే పూరి జగన్నాథ్ సీఎం .. తాను హోమ్ మినిస్టర్ అయ్యేవారమని అలీ వ్యాఖ్యానించారు. దీనికి కారణం కూడా లేకపోలేదు..పూరి జగన్నాథ్ బీచ్‌లలో కూర్చొని కథలు రాసుకోవడం అలవాటు. తన సినిమాల్లో కొన్ని సన్నివేశాలైనా బ్యాంకాక్‌లో షూట్ జరుపుకోవాల్సిందే. అంతేకాదు తనకు బ్యాంకాక్‌లో అభిమానులు ఉన్నారని, అక్కడ పోటీ చేసినా గెలుస్తానని పూరి జగన్నాథ్ ఎన్నోసార్లు చెప్పారు. ఆ ఉద్దేశంతోనే పూరి జగన్నాథ్ అక్కడ పోటీ చేస్తే సీఎం అవుతారని అలీ కామెంట్స్ చేశారు.

# ఒకప్పుడు రోజా కాళ్లు మొక్కినోళ్లే వీళ్లంతా..జబర్దస్త్ నటుడు సంచలన కామెంట్స్..!



ఏపీలో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. టీడీపీ, జనసేన , బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి అధికార వైసీపీని ఎదుర్కొన్నాయి. ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి అధికారంలోకి రావడం జరిగింది. ఇక ఏపీ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయగా, డిప్యూటీ సీఎం బాధ్యతలు తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీసుకున్నారు. 20119లో జరిగిన ఎన్నికల్లో రెండు చోట్ల ఓడిపోయిన పవన్ కల్యాణ్, ఈసారి పిఠాపురం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తెలుగు ఇండస్ట్రీ మొత్తం కూడా కృషి చేసిందనే చెప్పాలి. ప్రముఖ యాక్టర్లందరూ కూడా పవన్ విజయాన్ని కోరుకున్నారు. ఇక జబర్దస్త్ ఆర్టిస్టులందరూ పవన్ విజయం కోసం పిఠాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుడిగాలి సుధీర్, రామ్ ప్రసాద్, గెటప్ శ్రీను, హైపర్ ఆది, జనసేన పార్టీ తరపున ప్రచారం చేశారు. వీరంతా కూడా మాజీ మంత్రి రోజాపై ఘాటు విమర్శలు చేశారు. కానీ ఒక్క రాకింగ్ రాకేష్ మాత్రమే రోజాకు మద్దతుగా నిలిచారు. అయితే రాకింగ్ రాకేష్ వైసీపీకి సపోర్ట్ చేయడంతో పవన్ కళ్యాణ్ అభిమానులు రాకేష్‌ను టార్గెట్ చేస్తూ బూతులు తిట్టడంతో పాటు నీకు ఇండస్ట్రీలో ఆఫర్లు లేకుండా చేస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. అయితే పవన్ ఫ్యాన్స్ వార్నింగ్ కు భయపడిన రాకేష్ ఆ వీడియోను వెంటనే డిలీట్ చేయడం జరిగింది. తాజాగా దీనిపై రాకింగ్ రాకేష్ స్పందించారు. రోజా మీద అభిమానంతోనే తాను ఆమెకు మద్దతుగా నిలిచానని రాకింగ్ రాకేష్ చెప్పుకొచ్చారు. ఆమె మీద అభిమానంతో నగరి వెళ్లి ప్రచారం చేశానని..నాది ఉడతా భక్తి లాంటిదని ఆయన తెలిపారు. నేను ఇబ్బందులో ఉన్నప్పుడు ధైర్యం చెప్పి అండగా నిలిచారని.. నాతో పాటు చాలా మంది ఆమె సహాయం పొందారు. నా చేతుల ద్వారా కూడా ఎంత మందికి ఆమె మేలు చేశారో నాకు తెలుసునని రాకేష్ పేర్కొన్నారు. ఒకప్పుడు ఆమె కాళ్లు మొక్కిన వారు కూడా ఇప్పుడు విమర్శించే స్థాయికి ఎదిగారని..అది వారి వ్యక్తిత్వానికే వదిలేద్దమంటూ రాకేష్ తెలిపారు.

# సంక్షేమ ఆద్యుడు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో.. రాజకీయంగా పయనిస్తా: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** నందివాడ మండలం తుమ్మలపల్లి గ్రామంలో గ్రామ టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.. ప్రథమ వార్షిక వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సర్పంచ్ రాధాకృష్ణ మరియు గ్రామ టిడిపి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గత ఐదేళ్లుగా మేము చెప్పిందే చేయాలి అన్నట్లు,సాగిన నియంత పాలనకు భిన్నంగా.. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగ సీఎం చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. ఇప్పటివరకు అధికారులతో నిర్వహించిన సమావేశాల్లో.. గత పాలకులు ప్రజల సమస్యలపై అసలు దృష్టి పెట్టలేదని తనకు అర్థమైందని రాము పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడం.. రోడ్లకు మరమ్మత్తులు చేయడం ప్రాధాన్యతలుగా తీసుకొని కృషి చేస్తున్నానని.. ఇప్పటికే ఆ దిశగా సమస్యల పరిష్కారానికి చర్యలు కూడా తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలియచేశారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, నందివాడ మండల టిడిపి నాయకులు, తుమ్మలపల్లి గ్రామ టిడిపి కమిటీ సభ్యులు, టిడిపి అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# నాటి రామారావు నోటి మాట - నేడు చంద్రన్న రైతుల సంక్షేమ బాట

- ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ



**చంద్రగిరి,జూన్ 27 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత ముఖ్యమంత్రి అన్న రామారావు నాడు రైతులే దేవుళ్ళని చెప్పిన మాటకు కట్టుబడి నేడు ముఖ్యమంత్రి చంద్రన్న రైతుల సంక్షేమ బాట పడుతున్నారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి మండలం కొత్తపేట నూకలగుంట, రామచంద్రాపురం మండలం గంగిరెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రాలలో గురువారం రాయితీతో వేరు శెనగ విత్తన కాయల పంపిణీని ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రైతుల సంక్షేమం కోసం ఆవిర్భవించిందని పార్టీ జెండాలో రైతు నాగలి ఇమిడి ఉందని తెలిపారు. నాడు రామారావు తెలుగు క్రాంతి పథకంతో రైతులకు పలు కార్యక్రమాలు చేపట్టారని యంయల్ఏ గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు అదే బాటలో కొనసాగుతూ వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలియజేశారు. రైతులకు రాయితీతో విత్తనాలు, ఎరువులు ఇవ్వటమే కాకుండా వ్యవసాయ యంత్ర పరికరాలు ట్రాక్టర్లు బిందు తుంపర సేద్య పరికరాలు గతంలో చంద్రబాబు నాయుడు అందించారన్నారు. 2019 నుంచి2024 వరకు రైతులకు ఎలాంటి యంత్ర పరికరాలు కానీ ఎరువులు కానీ విత్తనాలు కానీ వైసిపి ప్రభుత్వం అందించకపోవడంతో రైతులను ఎన్నో సమస్యలకు గురిచేసింది అన్నారు. నేటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు.కరువు సమయంలో రెయిన్ గన్స్ తో పంటలను కాపాడిన ఘనత చంద్రబాబు దేనని చెప్పారు. రైతులందరూ వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల ఎంపీడీవో వి వి సూర్య సాయి, ఎమ్మార్వో మారుతి, డి ఎ వో ప్రసాద్ రావు, ఏవో విజయభాస్కర్, రామచంద్రాపురం ఎంపీడీవో పునీతరాణి వ్యవసాయ అధికారిని స్రవంతి, టిడిపి, జనసేన, బిజెపి ల మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు మహిళలు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు.



గురువారం ఇటీవల రాష్ట్ర ఐటీ, విద్యా, ఆర్టీజీ శాఖల బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ బాబు గారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పెరిక సాధికారిక సభ్యులు రామధేని వేణుబాబు సెక్రటేరియట్ లో మంత్రి గారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. అంతా పల్లెల నుంచి అమెరికా వెళ్తే.. అక్కడ చదివిన లోకేశ్ పల్లె గడపల వద్దకు వచ్చారని, సిమెంట్ రోడ్లతో, ఎల్ఈడీ వెలుగులతో వాటి రూపురేఖలు మార్చేశారనీ వేణుబాబు కొనియాడారు. -గుడివాడ, జూన్ 27 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188